సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 29 డిసెంబర్ 2024 | పేజీలు 11

### రెవెన్యూ సదస్సుల్లో
# గ్రామస్థాయి భూ సమస్యలు పరిష్కారం

ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ



వివరాలు 2లో

## వేనాటి కుటుంబానికి
# వెన్నుపోటు

### వేనాటికి తెలుగుదేశం ముగింపు పలికినట్లేనా

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** మేడిపండు చూడ మేలిమైయుండు.. పొట్టవిప్పి చూడ పురుగులుండు అన్న చందంగా సూళ్లూరుపేట నియోజకవర్గం లో తేదేపా పరిస్థితి తయారైంది. పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు, కష్టపడ్డ ద్వితీయశ్రేణి నేతలకు పార్టీలో గుర్తింపు లేకుండా పోతుందని పార్టీలో కష్టపడే నేతలు కార్యకర్తలకు అండగా ఉండడం లేదని ఆరోపణలు ఉన్నాయి. తెలుగు దేశం పార్టీ అంటేనే వేనాటి కుటుంబం, వేనాటి కుటుంబం అంటేనే తెలుగు దేశం పార్టీ. అలాంటి కుటుంబం అధికారంలోకి వచ్చిన తర్వాత వేనాటికుటుంబానికి వారసుడు వేనాటి మునిరెడ్డి కుమారుడు వేనాటి సతీష్‌రెడ్డి, ప్రతిపక్షంలో 5సంవత్సరాలు అధికార పార్టీని ధీటుగా ఎదుర్కొని పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు

మిగతా 2లో



## జనవరి 13న కుంభమేళాలో శ్రీవారి నమూనా ఆలయం



**తిరుమల, మేజర్‌న్యూస్:** హిందు ధర్మ ప్రచారంలో భాగంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్(అలహాబాద్) వద్ద 2025 జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక కుంభ మేళాలో శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేస్తాం. ప్రయాగ్‌రాజ్‌లోని భజరంగదాస్ రోడ్డు, వాసుకీ ఆలయం ప్రక్కనే గల సెక్టారు 6 నందు శ్రీవారి ఆలయంనుఏర్పాటు చేస్తున్నాం. ఉత్తరాది భక్తులు శ్రీవారి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా తిరుమల తరహాలో స్వామివారి కైంకర్యాలు, ఉత్సవాలు నిర్వహిస్తాం. ప్రతిరోజు ఈ నమూనా ఆలయంలో తిరుమల తరహాలో నిత్యం సుప్రభాతం నుండి ఏకాంత సేవ వరకు సేవలు నిర్వహిస్తాం. జనవరి 18, 26, ఫిబ్రవరి 3, 12 తేదీలలో శ్రీవారి కల్యాణాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

### చట్ట విరుద్ధ ఘటనలపై
# ఉక్కు పాదం మోపాలి

**చిన్నపిల్లలు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి, పోక్సో యాక్ట్ ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకూడదు**

**ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు రవాణా కాకుండా నిఘా ఉంచాలి**

**తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పోలీసులు ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే, స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేయడంలో వెనకడుగు వేయకుండా చూడాలి. సామాన్య ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగినప్పుడే పోలీసు విభాగాన్ని ప్రజలు విశ్వసిస్తారు. గాంజా, మత్తుపదార్థాల అమ్మకం, సరఫరాను అరికట్టడానికి కృషి చేయాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేసేవారిపై చర్యలు తీసుకోవాలి. బార్లు, వైన్‌షాపుల వారికి కేటాయించిన టైం ప్రకారం మాత్రమే తెరిచి ఉంచాలి. ప్రతి షాపుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేటట్లు చూడాలి. జిల్లా నెలవారి నేర సమీక్ష సమావేశం తిరుపతి శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం సావేరి సమావేశ మందిరంలో జరిగింది. ఈసమావేశంలో పెండింగ్‌లో ఉన్న పోలీస్ స్టేషన్లకు సంబంధించిన కేసులను వాటి వివరాలను చర్చించారు. వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కరించాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు బాధ అయినా, కష్టమైన ముందుగా వచ్చేది పోలీసు వారి వద్దకేనని నిజాయితీగా అంకితభావంతో వ్యవహరించినప్పుడే ప్రజల మనసులో చీరకాలంగా గుర్తుండి పోతామన్నారు. కేసు నమోదు చేసినప్పటినుండి కోర్టుకు పంపి ముద్దాయికి శిక్ష పడేంతవరకు పూర్తిస్థాయిలో పర్యవేక్షించినప్పుడే బాధితులకు పూర్తి న్యాయం చేసిన వారమవుతామన్నారు. ప్రాపర్టీ కేసులకు సంబంధించి కేసులలో

మిగతా 2లో

# 450 మొబైల్ ఫోన్లను రికవరీ : ఎస్పీ

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** సుమారు రూ.90లక్షలు విలువ గల 450 మొబైల్ ఫోన్లను చాట్ బాట్ ద్వారా చిత్తూరు జిల్లా పోలీసులు రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు తెలిపారు. ఈ మేరకు శనివారం చిత్తూరులోని పోలీసు అతిథిగహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న మొబైల్‌లను జిల్లా ఎస్పీ మీడియాకు చూపించి వివరాలు వెల్లడించారు. ఇప్పటివరకు చిత్తూరు జిల్లా పోలీసులు పది దశలలో సుమారు 6 కోట్ల 51 లక్షల విలువ గల 3085 ఫోన్ల రికవరీ చేశారని ఎస్పీ తెలిపారు. వచ్చిన సమాచారం మేరకు సాంకేతిక పరంగా మొబైల్ ఫోన్లు రికవరీలో భాగంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ మరియు మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో చిత్తూరు జిల్లా పోలీసులు పర్యటించి మొబైల్ ఫోన్ల రికవరీ చేశారని ఆయన వివరించారు. మొదటి దశలో 500 ఫోన్‌లు, రెండో దశలో 200ఫోన్లు, మూడవ దశలో 300ఫోన్లు, నాలుగవ దశలో 200ఫోన్లు, ఐదవ దశలో 300, ఆరవ దశలో 200 ఫోన్లు, ఏడవ దశలో 330 ఫోన్లు, ఎనిమిదవ దశలో 305 ఫోన్లు, తొమ్మిదవ దశలో 300, పదవ దశలో 450 ఫోన్లు మొత్తం 3085ఫోన్ల రికవరీ చేసినట్లు ఎస్పి పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా క్రైమ్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర రావుతో పాటు చాట్‌బాట్ సిబ్బంది బాపూజీ, శ్రీనివాసన్, రఘురామన్‌ల ఆధ్వర్యంలో మొబైల్ ఫోన్లను రికవరీ చేసారని తెలిపారు.ప్రజలకు మంచి సేవలందించేందుకు చాట్‌బాట్ బృందం మొబైల్ ట్రాకింగ్‌పై బాగా పని చేస్తున్నారన్నారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్రవంటి రాష్ట్రాల నుండి మొబైల్ ఫోన్ల రికవరీ చేసి భాదితులకుఅందజేస్తున్నామన్నారు. ఇంకా పెండింగ్ రికవరీలు ఉన్నాయని వాటిని కూడా అతిత్వరలో రికవరీ చేసి భాదితులకు అందచేస్తామన్నారు. మొబైల్‌వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ఫిర్యాదుదార్ల ఆధారంగా కొందరికి ఎస్పీ మణికంఠ చందోలు మొబైల్ ఫోన్లు అందజేశారు. బాధితుల ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడంతో పలువురు బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ చిత్తూరు జిల్లా పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు. మొబైల్ తీసుకోవడం కోసం ఇతర రాష్ట్రాల నుండి చిత్తూరుకు రాని వారికి ప్రత్యేకంగా కొరియర్ ద్వారా వారి ఇంటికి చేర్చుతామని ఎస్పీ తెలిపారు.



## ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని అగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ జన్మదిన వేడుకలు శనివారం అగస్త్య ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ యశోద పాల్గొని ఓపెన్ డే గణితాన్ని ప్రారంభించారు. ఈ ఓపెన్ డే మ్యాథ్ కార్యక్రమంలో విద్యార్థులకు క్విజ్, గణిత శాస్త్రంపై ప్రసంగాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు గణిత శాస్త్రంపై అవగాహన కల్పిస్తూ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో కొడతనపల్లి, గుడిపల్లి, ఆత్రేయ పాఠశాల వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. విజేతలకు ప్రొఫెసర్ యశోద, అంతర్జాతీయ ఆగస్టు ఫౌండేషన్ చీఫ్ ఆఫీసర్ సురేష్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.



## ఎన్నో ఏళ్ళ తాగునీటి సమస్య పరిష్కారం

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా నెలకొక్క తీవ్ర తాగునీటి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసన మండలి విప్, కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, శాసన మండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ప్రత్యేక చొరవతో సమస్య పరిష్కారమైనట్లు గ్రామస్తులు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న ప్రజల బాధను చూసి పరిష్కార మార్గం చూపిన ప్రతి ఒక్క టిడిపి నాయకులకు చెక్కునత్తం పంచాయతీ తరపున గ్రామస్తులు స్థానికులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, తిమ్మప్ప, మునిరత్నం, రాము, వెంకటాచలం, రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.



## డాంగే కుటుంబ సభ్యులకు బొజ్జల బృందమ్మ పరామర్శ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ టీడీపీ అధ్యక్షులు డాంగే కుటుంబ సభ్యులను తెలుగు దేశం నాయకురాలు బొజ్జల బృందమ్మ శనివారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతొ డాంగే సతీమణి కిట్టు మాతృమూర్తి పద్మావతి వారి చిత్రపటానికి నివాళులార్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆదివారం విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 29 ఆదివారం సెలవు దినం అయినప్పటికీ నాయుడుపేట డివిజన్‌లోని అన్ని విద్యుత్ బిల్లులు వసూళ్ల కేంద్రాలు తెరచి ఉంటాయని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని వినియోగదారులు బిల్లులు చెల్లించాలని కోరారు. ఏపీ ఎస్పీడీసీయల్ కస్టమర్ యాప్ ద్వారా ఇంటి నుంచే విద్యుత్ సర్వీసు నెంబర్ ను యాప్ లో రిజిస్టర్ చేసుకుని బిల్లు చెల్లించవచ్చున్నారు. గూగుల్‌లో ఏపీఎస్పీడీసీఎల్ బిల్ పేమెంట్ అని టైప్ చేసి 13 అంకెల సర్వీస్ నెంబర్ ను,క్యాప్చను ఎంటర్ చేసి సబ్మిట్ చేయవలెను,స్క్రీన్ పై బిల్ డెస్క్ వస్తుంది. బిల్ డెస్క్ పై నొక్కగానే మన సర్వీస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు చూసుకుని సబ్మిట్ చేసిన అనంతరం క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్,యూపీఐ, ఫోన్ పే ద్వారా ఇంటి నుండే బిల్లులు చెల్లించవచ్చని తెలియజేశారు. ఈ పద్ధతి చాలా సులభతరం అని కావున వినియోగదారులు ఇంటి నుండి చెల్లించవచ్చని తెలిపారు.

## ఎంపీడీఓపై దాడికి కార్యాలయ సిబ్బంది నిరసన

**వాకాడు, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ప్రజా పరిషత్ నందు ఎంపిడిఓ జవహర్ బాబు మీద విధులలో ఉండగా విధులను ఆటంక పరుస్తూ ఆటవిక దాడి చేసిన ఎంపీపీ కుమారుడు సుదర్శన్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని ఇక మీదట ఎవరూ కూడా ప్రభుత్వ ఉద్యోగులు మీద దాడులకు పాల్పడాలనే ఆలోచన రావాలి అంటే కూడా వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ జవహర్ బాబుకి సంఘీభావం తెలుపుతూ తిరుపతి జిల్లా వాకాడు ఎంపిడిఓ, పిఎం అన్నపూర్ణ రావు, ఏఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల పరిషత్ సిబ్బంది, వెలుగు సిబ్బంది నిరసన తెలియజేశారు.

## ఎమ్మెల్యేని కలసిన డిఎంఅండ్‌హెచ్ఓ

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజవకవర్గ పరిధిలోని ఆసుపత్రుల్లో మౌళిక వసతుల కల్పనపై డిఎంఅండ్‌హెచ్ఓ బాలకృష్ణనాయక్ ఎమ్మెల్యేతో సమీక్ష నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్‌ను కలసిన డిఎంఅండ్‌హెచ్ఓ ప్రాంతీయ వైద్యశాలలో మౌళిక వసతుల కల్పన, ప్రహరీ నిర్మాణం నిధులు, పలు ఆసుపత్రుల్లో ఉన్న ఖాళీల భర్తీకి తీసుకోవల్సిన చర్యలను చర్చించినట్లు తెల్సింది. డిఎంఅండ్‌హెచ్ఓ ఎంఎల్ఏని సత్కరించారు.



**వాణిజ్య అసోసియేషన్...** గూడూరు వాణిజ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఎల్ఏని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్‌ని కిరీటంతో అలంకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి చెంచురామయ్య, బయ్యా మోహన్‌రావు, వెంకటసుబ్బయ్య, శంకర్, సుధాకర్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# చట్ట విరుద్ధ ఘటనలపై ఉక్కు పాదం మోపాలి

(మొదటిపేజీ తరువాయి)

పురోగతి సాధించాలని కేసుల పట్ల శ్రద్ధ వహించినప్పుడే పురోగతి కనిపిస్తుందని, అధికారులు నిబద్దతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రతి పోలిస్ అధికారి స్టేషన్ పరిదిలోని గ్రామాలను సందర్శించడంతోపాటు క్షేత్రస్థాయిలో గ్రామ సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల యొక్క కష్టసుఖాలను సమస్యలను తెలిసికొని పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. యువతతో ముఖాముఖి మాట్లాడి సైబర్ నేరాలు, లోన్ యాప్‌ల గురించి అవగాహన కల్పించడం. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క అధికారి వెళ్లి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకున్నప్పుడే మనకు వాటిని పరిష్కరించడానికి వీలవుతుందని తద్వారా కొన్ని నేరాలను నియంత్రించడానికి వీలవుతుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి తగిన ముందస్తు సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకొనిశాంతిభద్రతల పరిరక్షణకు ఉపయోగపడే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా రాబోవు పండగ పర్వదినాలను పరిష్కరించుకొని ఎక్కడా కూడా ఎలాంటి ఘటనలకు తావు లేకుండా చూడాలని, ముఖ్యంగా జూదం, మట్కా, కోడి పందాలు జరగకూడదని, అలాగే డీజే సాంగ్స్, రికార్డింగ్ డాన్సులు, అశ్లీల నృత్యాలు మొదలగు వాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదన్నారు. ఒకవేళ ఎక్కడైనా నిర్వహించినట్లు సమాచారం వస్తే కచ్చితంగా ఆ స్టేషన్ అధికారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోక తప్పదని ఇలాంటి వాటిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. చట్ట





విరుద్ధ కార్యక్రమాలు నిర్వహించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అవసరమైతే సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే తరచు తీవ్రమైన నేరాలకు పాల్పడే వారిపై కూడా చట్ట ప్రకారం రౌడీ షీట్లు ఓపెన్ చేయడంతో పాటు గట్టి చర్యలను తీసుకోవాలన్నారు. కేసులలో పురోగతి సాధించాలంటే సాంకేతికపరమైన సాక్షాదారాలు అవసరమని ఆ దిశగా ముందు చూపుతో వెళ్లాలని నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో, వాణిజ్య సముదాయాలు రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా సంబంధిత యాజమాన్యాన్ని కోరి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. దొంగతనాలకు సంబంధించిన కేసులలో నేర పరిశోధన, నేరస్తులు గుర్తింపు, దొంగిలించబడిన సొత్తు స్వాధీనం ఇలాంటివి కీలక విషయాలన్నీ, త్వరితగతిన కేసులను పూర్తిచేసి నేరస్తులను అరెస్టు చేయగలిగితే ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకాన్ని ద్విగుణీకృతం చేయవచ్చన్నారు. కేసులకు సంబంధించి ఖచ్చితమైన ఆధారాలు లేకుండా నిర్బంధించడం, శిక్షించడం, వంటి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ప్రతిరోజు పోలీసులు స్పెషల్ డ్రైవర్ లను నిర్వహించి వితౌట్ లైసెన్స్, త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు మైనర్ డ్రైవింగ్ లపై చర్య తీసుకోవాలన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అధనపు ఎస్పీ లు వెంకట్రావు అడ్మిన్, రవిమనోహరాచారి లా ఆర్డర్, నాగభూషణ రావు క్రైమ్, రామకృష్ణ తిరుమల, శ్రీనివాసరావు సాయుధ దళం, గిరిధర్ డిఎస్‌పి ఎస్‌బి, సబ్ డివిజన్ డియస్‌పిలు, సిఐలు, యస్ఐలు పాల్గొన్నారు.

## వేనాటి కుటుంబానికి వెన్నుపోటు

(మొదటిపేజీ తరువాయి)

తోడుగా నిలిచారు. మీకు నేనున్నాను అంటూ తమ సొంత భవనాన్ని సుమారు మూడు దశాబ్దాలుగా తెలుగు దేశం పార్టీ కార్యాలయంగా వినియోగించుకొంటూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. అలాంటి వేనాటి సతీష్ రెడ్డిని పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కొంత మంది తమ స్వార్థం కోసం వేనాటి కుటుంబాన్ని దూరం చేస్తున్నారని వేనాటి అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారు. దీనికి నిదర్శనం ఇటీవల పది రోజుల క్రితం పట్టణ ప్రాంతంలో నూతనంగ ప్రారంభించిన చందన షాపింగ్ మాల్స్, సిఎంఆర్ ప్రారంభోత్సవానికి కనీసం ఆహ్వానం కూడ లేక పోవడంతో ఆయన అనుచరులు ఎక్కడ చూసినా ఇవే మాటలు వినిపించాయి. మరి కొందరు వేనాటి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ముగింపు పలికిందనడానికి చందన షాపింగ్ మాల్ ప్రారంభంతో అర్థం అయిపోయిందని గుస గుసలు వినిపిస్తున్నాయి. అధికార పక్షంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, కూడ సతీష్ రెడ్డిని దూరం చేయడం పార్టీకి మంచిది కాదని కూడ ఆయన అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో గ్రామస్థాయి భూ సమస్యలు పరిష్కారం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో గ్రామస్థాయి భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం ఓజిలి మండలంలోని ఆరిమేనుపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రాజు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందనిదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కొరకు డిసెంబర్ 6 నుండి జనవరి 8వరకు రెవెన్యూ సదస్సులను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, గ్రామాలలో ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మనం గమనిస్తే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు పీజీఆర్ఎస్ నిర్వహణలో, అలాగే కలెక్టర్ నిర్వహించే పీజిఆర్ఎస్ ఫిర్యాదులు అన్నిటినీ పరిశీలిస్తే సుమారు 70 శాతం రెవెన్యూ సమస్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వాటి పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారు అని, సక్రమంగా నిర్వహించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చేసినతొలి 5 సంతకాలలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందని తద్వారా రీసర్వే, ఫ్రీ హెూల్డ్ చేసిన భూముల అవకతవకలపై పరిష్కారం కొరకు రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు. రెవెన్యూ సంబంధిత భూ సమస్యల పరిష్కారం ద్వారా గ్రామాల్లో తగాదాలు తగ్గిపోయి శాంతి భద్రతలు కూడా మెరుగు పడతాయని అన్నారు. గ్రామాలలోని ప్రజలకు సంబంధించిన భూ సంబంధిత, ఇతర రెవెన్యూ సంబంధిత



సమస్యలపై రెవెన్యూ సదస్సులలో అర్జీలు వస్తున్నాయని, వాటి పరిష్కారం కొరకే ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహణ అని, రెవెన్యూ యంత్రాంగం ప్రజల ముంగిటకు వచ్చి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్డీవో, తహశీల్దార్ తదితర రెవెన్యూ అధికారులు గ్రామంలోని ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సంబంధిత, భూములకు సంబంధించిన, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే, మ్యుటేషన్ తదితర సమస్యలు ఉంటే వారి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించిన రోజు అర్జీలు స్వీకరించి పరిష్కారం అప్పటికప్పుడే పరిష్కారం ఐతే పరిష్కారం చూపాలని, లేని పక్షంలో 45 రోజులలో నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగ పడుతుందని, తహసీల్దార్, రెవెన్యూఇన్స్పెక్టర్, సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ,మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ శాఖ ప్రతినిధి, అవసరమైన చోట్ల అటవీ, దేవాదాయ శాఖ,వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఈ అధికార బృందాలు పాల్గొంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, ఓజిలి తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ఎద్దల ధనుంజయ రెడ్డి ,ఈశ్వర్ రాజు, రవీందర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, సుబ్బారెడ్డి, కార్తీక్ రాజు, మల్లికార్జున రాజు, పురుషోత్తం రాజు, అల్లాభక్ష, ఆర్ఐ విజయ్‌కుమార్, విఆర్ఓ తిరుపాలయ్య, కిషోర్ కుమార్ రాజు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వంతెన మళ్లింపుల వద్ద మరమ్మతులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** సాగరమాల జాతీయ రహదారి మళ్లింపుల వద్ద ఎట్ట కేలకు మరమ్మతులు చేపట్టారు.



వరగలి క్రాస్ రోడ్డు నుంచి కోర్టు వరకు నిర్మిస్తున్న నాలుగువరసల రహదారి నిర్మాణంలో పలు చోట్ల మళ్లింపులు ఏర్పాటు చేశారు. అయితే అంకుల పాటూరు వద్ద వంతెన నిర్మాణం పూర్తైనా మళ్లింపుల్లో వాహనదారుల అగచాట్లపై "సూర్యప్రత్యేక కథనం"పై స్పందించిన గుత్తేదారు వంతెన వద్ద ఉన్న నీళ్లు, బురద తొలగించి రహదారి ఏర్పాటు చేశారు. దీంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రధాన రహదారికి మర్మతులు చేట్టాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఒలంపియాడ్‌కు ఎంపికైన విద్యార్థులకు అభినందన

**గూడూరు, మేజర్‌న్యూస్:** దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఒలంపియాడః మొదటి దశ పోటీల్లో



ఎంపికైన పాఠశాల విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి గణితంలో 105మంది, ఆంగ్లంలో 95మంది, జనరల్ నాలెడ్జ్‌లో 48 మంది, సైన్స్ విభాగంలో 59 మది అర్థమెటిక్స్ విభాగంలో 31 మంది విద్యార్థులు ఎంపికైనారన్నారు. తమ పాఠశాల ప్రాధాన్యతలను వివరిస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌లు శ్రీహరిబాబు, హరిబ్రహ్మ యాదవ్, చందన, కిరణ్మయ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ తరలింపుపై స్పందించిన తహశీల్దార్

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏరూరులో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో స్మశానవాటికలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని అర్జీ ఇచ్చిన వెంటనే చిల్లకూరు తహశీల్దార్ శ్రీనివాసులు స్పందించారు. వెంటనే గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ లను పంపించి విచారణ జరిపారు. ఎవరైనా శ్మశానలలో ఇసుక తరలించిన,స్మశానాలను ఆక్రమించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మా గనులకు అనుమతులివ్వండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** క్వార్ట్జ్ ఖనిజం తవ్వకాలు, తరలింపుకు తమ గనులకూ అనుమతులివ్వాలని క్వార్ట్జ్ గనుల యజమానులు సమావేశంలో డిమాండ్ చేసినట్లు తెల్సింది. శనివారం మధ్యాహ్నం జాతీయ రహదారిపై ఉన్న ఓ హెటల్‌లో నిర్వహించిన క్వార్ట్జ్ గనుల యజమానులు ప్రభుత్వం కొందరికి అనుమతులు ఇచ్చి మిగిలిన వారికి ఇవ్వక పోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. దాదాపు 140 గనులు ఉండగా కేవలం 24గనులకు అనుమతులు ఇవ్వడంలో అధికారులు పక్షపాతం చూపుతున్నారని ఆరోపిస్తున్నారు. దీనికితోడు నిత్యం ఇతర రాష్ట్రాల బిల్లులతో ఇక్కడ నుంచి క్వార్ట్జ్ ఖనిజం తరలి పోతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ కొందరినే ఇబ్బందులు పట్టడం ఏమిటని ప్రశ్నించినట్లు తెల్సింది. అదే విదంగా కొన్ని మైన్లకు పల్స్‌పర్, మైకా తరలించే పేరుతో అనుమతులు ఇవ్వడంలోనూ అవకతవకలు జరిగినట్లు ఆరోపిస్తున్నారు. దీనిపై కూడ గనుల యజమానులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెల్సింది. ఏదిఏమైనా క్వార్ట్జ్ ఖనిజం చుట్టూ తిరుగుతున్న రాజకీయం ఏ దరికి చేరుతుందో చూడాల్సి ఉంది.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**దక్కిలి, మేజర్‌న్యూస్:** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. శనివారం దక్కిలిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులు ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లబిస్తుందని చెప్పారు. ప్రజల నుంచి రెవిన్యూ సదస్సులకు ప్రజల నుంచి విశేష స్పందన లబించిందని, కుల, ఆదాయ, నివాస దృవీకరణ పత్రాలతో పాటు పాసుబుక్కుల్లో మార్పులు చేర్పులు తప్పొప్పుల సవరణపై ప్రజల నుంచి 26అర్జీలు స్వీకరించామని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్రారెడ్డి, మచ్చల వేణు, గురుకుల కళాశాల విద్యాకమిటి చైర్మన్ సర్వేపల్లి రత్నయ్య, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు వేణు, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న, ఆరి ప్రియాంక, వెంకటయ్య పాల్గొన్నారు.



## బీజేపీ మండల అధ్యక్షులుగా నరసింహులు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అక్కగారిపేట గ్రామానికి చెందిన కలిచేటి నరసింహులుకి అరుదైన పదవి దక్కింది. భారతీయ జనతా పార్టీ పెళ్లకూరు మండల అధ్యక్షులుగా కలిచేటి నరసింహులును బేజేపీ పార్టీ ఆదేశాలు మేరకు నియమిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండలంలోని తల్వాయిపాడు గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత విధివిధానాలను పాటిస్తూ మండల అధ్యక్షులుగా కలిచేటి నరసింహులను నియమించడం జరిగిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి అన్నారు. నూతన పదవిని చేపట్టిన కలిచేటి నరసింహులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు మాట్లాడుతూ బిజెపి పార్టీ మండలంలో బలోపేతం చేసే విధంగా కృషి చేస్తమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు జి.మురళి, వీరయ్య, గణేష్, సునీల్, బుజ్జమ్మ, రమణయ్య పాల్గొన్నారు.



## విద్యుత్ చార్జీలపై వైసీపీది కపట ప్రేమ : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** విద్యుత్ చార్జీల వ్యవహారంలో చేయాల్సింది అంతా చేసిన వైసిపి ఇపుడు కపట ప్రేమ ఒలకబోస్తుందని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆరోపించారు. శనివారం ఉదయం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేపిన నిర్వాహం కారణంగానే విద్యుత్ వ్యవస్థ ఈ స్థితికి కారణమన్నారు. ఆ పార్టీ నాయకులు కూడతమ ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు ఏ విధంగా కుప్ప కూలాయో గుర్తుకు తెచ్చు కోవాలన్నారు. నిర్వీర్యం అయిన వ్యవస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిలో పెడతూ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారని పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు వైసిపి నాయకుడు జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కుయుక్తులను ప్రజలు నమ్మేపరిస్థితి లేదని తెలిపారు. వాళ్లకు మరోసారి అవకావం ఇస్తే రాష్ట్రంలో అరాచకాలు పరాకాష్టకు చేరుకుంటాయని విమర్శించారు. మా నాయకులను విమర్శించే అర్హత



వైసిపి నాయకులకు లేదని విమర్శించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, జలీల్ అహ్మద్, బిల్లు చెంచు రామయ్య, ప్రవీణ్‌యాదవ్, వెదనపర్తి భాస్కర్‌రెడ్డి, రావుల వెంకటేశ్వర్లు, అబ్దుల్ రహ్మాన్, కోటారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలను 10 సార్లు పెంచిన ఘనత జగన్‌దే : ప్రభుత్వ విప్

**వెదురుకుప్పం/కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వం హయాంలో ఐదు సంవత్సరాలలో పదిసార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన పాపం జగన్మోహన్ రెడ్డి దేనని ప్రభుత్వ విప్, గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం. థామస్ తీవ్రంగా శనివారం విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి అవనీతి కారణంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలపై ఒక లక్ష 29 వేలకోట్ల విద్యుత్ బరాన్ని ప్రజలపై మోపడం జరిగిందన్నారు. 22.5 మిలియన్ యూనిట్లతో చంద్రబాబు నాయుడు పాలన ప్రారంభమై 2019లో మిగులు యూనిట్లను జగన్ ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మిగులు విద్యుత్ పాలన ప్రారంభిస్తే, ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ



వనరులు ఉన్న మన రాష్ట్రం నేడు విద్యుత్ భారానికి జగన్ మోహన్ రెడ్డి ప్రధాన కారకుడని దుయ్యబట్టారు. విద్యుత్ సంస్థలపై 49 వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టిన జగన్మోహన్ రెడ్డి ఒక కొత్త విద్యుత్ ప్లాంట్‌ను కూడా నిర్మించలేకపోయారన్నారు. ట్రాన్స్ఫార్మర్లు, స్మార్ట్ మీటర్ లాంటి విద్యుత్ పరికరాలను కమిషన్ల కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కక్కుర్తి కిపాల్పడి అధిక రేట్లకు కొనుగోలు చేయడం వలనే వేలకోట్ల రూపాయలు నష్టం వచ్చిందన్నారు. జగన్మోహన్ రెడ్డి తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి కూటమి ప్రభుత్వంపై నిందలు వేసి ర్యాలీలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఎన్ని కుయుక్తులు వేసిన జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు ఆదరించే పరిస్థితిలో లేరన్నారు.

## భూ సమస్యలు పరిష్కార మార్గమే రెవెన్యూ సదస్సు

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** భూ సమస్యల పరిష్కార మార్గమే రెవెన్యూ సదస్సు అని పూతలపట్టు మండల తాసిల్దార్ గుర్రప్ప అన్నారు



శనివారం మండల పరిధిలోగల వేపనపల్లి గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాసిల్దార్ గుర్రప్ప మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో రైతుల భూములు పేర్లు మారి ఉన్న ఆన్లైన్ చేయకుండా ఉన్న ఒకరు సర్వే నంబరు వేరొకరు పాస్ బుక్‌లో ఎంట్రీ ఉన్న ఎటువంటి భూ సమస్యలు ఉన్న ఈ రెవెన్యూ సదస్సులో అర్జీ ఇచ్చిన యెడల క్లుప్తంగా పరిశీలించి భూ సమస్యలు పరిష్కరించబడుతుందని తాసిల్దార్ గుర్రప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గుర్రప్ప సర్పంచ్ వసంతమ్మ మాజీ సర్పంచ్ హేమాద్రి, పంచాయతీ సెక్రటరీ, సర్వేయర్, సబ్ రిజిస్టర్, ఎండోమెంట్ ఆఫీసర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శనీశ్వర స్వామికి విశేషమైన అభిషేకాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శనీశ్వరస్వామి ఆలయం వద్ద ప్రదోషములకు. శరణాగతి నందికి అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకానికి శివభక్తులు. సజ్జోమూర్తి వ్రతం చేసే భక్తులు ఈ అభిషేకంలో విశేషంగా పాల్గొన్నారు. స్వామివారికి ముందుగా పాలు, పెరుగు, తేనె, పంచామృతం, కొబ్బరి బొండాలు, చెరుకు రసం, వివిధ రకాలు ద్రవ్యాలతో స్వామి వారికి విశేషంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన అనంతరం స్వామివారిని వెండి నందిపై ఆలయం లోపల విశేషంగా ఉత్సవం నిర్వహిస్తారు. అనంతరం స్వామికి ధూపదీప నైవేద్యం విశేషంగా నిర్వహిస్తారు.




## ఏరూరులో రెవెన్యూ సదస్సు

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని ఏరూరు గ్రామంలో చిల్లకూరు మండలం తహశీల్దార్ కె.శ్రీనివాసులు అధ్యక్షతన, తెలుగుదేశం పార్టీ చిల్లకూరు మండలం ఉపాధ్యక్షుడు పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో ప్రజలు అర్జీలను అధికారులకు ఇవ్వడం జరిగింది. ప్రతి అర్జీదారులకు న్యాయం చేకూస్తామని, ప్రతి సమస్యకు పరిస్కారం చూపుతామని తహశీల్దార్ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న అన్నీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలో త్రాగునీరు, వీధి లైట్లు, రోడ్లు మొదలైనవి ఎక్కడా కూడా సమస్య రాకుండా చూస్తామని పూడిపర్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. గృహ నిర్మాణ స్థలాల కోసం, గృహ నిర్మాణాల మంజూరు కోసం, పింఛన్లు కోసం ఎక్కువగా ప్రజలు అర్జీలు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇంకా ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పూర్ణచంద్ర, మండల సర్వేయర్ మల్లికార్జున రావు, వీఆర్వోలు నరసింహులు, ఉదయ్, రామచంద్రయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉడత రాజయ్య, ఉడత శ్రీనివాసులు, బి.జె.పి నాయకులు గోను నాగార్జున, జనసేన నాయకులు పాల్గొన్నారు.



# 3న జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

**- జిల్లాలో 2,63,995 మంది ఎన్టీఆర్ భరోసా ఫించన్ లబ్దిదారులకు సుమారు రూ. 112.59 కోట్లు పంపిణీకి ఏర్పాట్లు**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు జనవరి నెలలో పంపిణీ చేయాల్సిన చెల్లింపులు జనవరి 1 వ తేది నూతన ఆంగ్ల సంవత్సరం తొలిరోజు కావడం వలన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 31 వ తేదీన మంగళవారం ఉదయం 6.00 గంటల నుంచి లబ్దిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31 వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని లబ్ధిదారులకు 02.01.2025 తేదీన వారి ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మంగళవారం జనవరి నెల పెన్షన్ల పంపిణీ పై కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో జనవరి నెలలో 2,63,995 మంది ఫించన్ దారులకు సుమారు 112.59 కోట్ల రూపాయిలు పంపిణీ చేయవలసి ఉండగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే 31.12.2024 వ తేదిన పెన్షన్ల పంపిణీ చేపట్టాలని, అదే రోజు 100 శాతం ఫించన్లు పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జనవరి నెల ఫించన్లు ఒక రోజు ముందుగా 31.12.2024న ఇస్తున్న విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది తప్పకుండా ఆరోజు ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. జిల్లాలోని పలువురు పెన్షన్ లబ్ధిదారులు ఒక రోజు ముందుగానే ఫించన్ ఇస్తున్నందుకు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే గత నెలలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పించన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయబడుతుందన్నారు. అలాగే నవంబర్ 2024 నెలలో జీవిత భాగస్వామి మరణించిన వారికి ఈ నెలలో కొత్తగా ఫించన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. కావున ఈ సమాచారం అందరికి తెలియచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, మునిసిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఘనంగా టిడిపి మహిళ నాయకురాలు
# అన్నా అనిత పుట్టినరోజు వేడుకలు

**- పేదలకు అన్నదానం, రక్తదాన కార్యక్రమాలు**
**- సంబరాలు చేసుకొన్న అన్నా రామచంద్రయ్య వర్గీయులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టిడిపి మహిళా నాయకురాలు, అన్నా రామచంద్రయ్య కుమార్తె అన్నా అనిత పుట్టినరోజు వేడుకలు స్థానిక జీవకోన సత్యనారాయణపురం లో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నా అనిత కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి యువ నేత శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు యువత రక్తదానం చేశారు. అన్నా అనిత పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నా రామచంద్రయ్య అన్నదానం చేశారు. అన్నా అనిత పుట్టినరోజు వేడుకల్లో టిడిపి నేతలు కృష్ణ యాదవ్, ఆనంద యాదవ్, ఉదయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు సీకే రేవతి, రఫీ, అక్కినపల్లి లక్ష్మయ్య, అశోక్, టిడిపి నగరం మాజీ అధ్యక్షులు దంపురి భాస్కర్ యాదవ్, పలువురు యువత మహిళలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## శ్రీవారి సన్నిధిలో జాతీయ మానవహక్కుల కమిషన్ చైర్పర్సన్

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని జాతీయ మానవహక్కుల కమిషన్ చైర్పర్సన్ సాయని విజయ భారతి దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిణి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ డాక్టర్ టి సుధారాణి ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీలలో భాగంగా శనివారం ఆమె గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని టీ సుధారాణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలను అక్కడి రోగులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేసి ప్రజల ఆరోగ్యరీత్యా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నరని అందులో భాగంగా ప్రతి కాన్పును ప్రభుత్వాసుపత్రుల్లో, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల్లో చేయించాలని ఆదేశాలు జారీ చేసి ఉన్నారని ఆ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ఆసుపత్రులలో జరిగే కాన్పులపై వైద్య కేంద్ర పరిధిలోని గర్భిణీలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఏ,ఎన్ ఎం లు ఎంఎల్ హెచ్ పి ల తోపాటు ఆశా వర్కర్లు విధిగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర పరిధిలో గల గర్భిణులకు ఎప్పటికప్పుడు కాన్పుల పై సలహాలు సూచనలు ఇస్తూ,వారిని విధిగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇచ్చే మందులను సక్రమంగా వినియోగించే విధంగా చూడాలన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను పరిశీలించి ఆన్లైన్



ద్వారా పొందుపరిచిన వివరాలను సరి చూశారు.వీటితోపాటు ఎన్‌సిడిసిడి 3.0లో భాగంగా ఏ విధంగా ఆన్లైన్లో పొందుపరుస్తున్నారు, అని పరిశీలించడం జరిగింది. అలాగే బిపి, షుగర్, లెవెల్స్ ను ఇతర దీర్ఘకాల వ్యాధులను ఏ విధంగా ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు,అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, వైద్య ఆరోగ్యశాఖ అధికారిని తనిఖీ చేసి పాఠశాల విద్యార్థులకు స్క్రీనింగ్ ఏ విధంగా చేస్తున్నారో అని విద్యార్థిని విద్యార్థులను, వైద్య సిబ్బంది లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి చంద్ర మహేష్, డిఎంఓ అనిల్ కుమార్, ఆర్‌బి ఎస్ కే శిరీష , ఏపీడి మాలిష్ట వాణి, ముని శేఖర్, రమేష్, మోహన్ శెట్టి పి.హెచ్.సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోరిన కోర్కెలు తీరడంతో మోకాళ్లపై కొండెక్కిన భక్తులు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానానికి భక్తులు ఇటు తమిళనాడు, అటు కర్ణాటక నుండి అధిక సంఖ్యలో వస్తుంటారు. భక్తులు ఎన్నో కోర్కెలు అమ్మవారిని కోరుకుంటుంటారు. అటువంటి భక్తుల కోర్కెలు తీర్చిన అమ్మ వారికి ఓ భక్తురాలు మోకాళ్ళ పై కొండ ఎక్కుతానని మొక్కుకుంది. ఆ భక్తురాలిని కరుణించిన అమ్మవారు. ఆ భక్తురాలు శనివారం బోయకొండ గంగమ్మ ఆలయానికి వచ్చి తన భక్తిని చాటుకున్నది.మోకాళ్ళ పై కొండెక్కి అమ్మవారిని దర్శించుకున్నది.



# బంగారు ఆభరణాల చోరీకి పాల్పడిన ముగ్గురు మహిళల అరెస్ట్

**- రూ.4.10 లక్షల విలువైన ఆభరణాలు స్వాధీనం**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** బంగారు నగల దొంగతనానికి పాల్పడిన ముగ్గురు మహిళలను అరెస్టు చేసి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు రెండవ పట్టణ సిఐ నెట్టికంటయ్య తెలిపారు. శనివారం నగరం లోని స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నెట్టికంటయ్య మాట్లాడుతూ యాదమరి మండలం యెర్రచెను గ్రామానికి చెందిన జ్ఞానమ్మ వయస్సు 65 సం, శుక్రవారం చిత్తూరు నగరంలోని స్థానిక రామ్ నగర్ కాలనీ నందు గల తన కుమారుని నివాసానికి వచ్చి తిరిగి మధ్యాహ్నం 12 గంటల 20 నిమిషాలకు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు సమీపంలో గల దర్గా సర్కుల్ నందు షేర్ ఆటోలో యాదమరి మండలానికి వెళుతుండగా, మార్గమధ్యంలో స్థానిక కాజూరు వద్ద ముగ్గురు మహిళలు ఆమె ప్రయాణిస్తున్న ఆటోలు యాదమరికి సహ ప్రయాణం చేశారు. మార్గమధ్యంలో ఆటోలో నుంచి దిగి వెళ్ళిపోయారు. యాదమూరి చేరుకున్న జ్ఞానమ్మ ఆటో డ్రైవర్‌కు నగదు ఇవ్వడానికి బ్యాగును పరిశీలించగా లేకపోవడంతో సమీప ప్రాంతమంతా పరిశీలించగా కూత వేటు దూరంలో తన బ్యాగు కనిపించడంతో అందులో పరిశీలించగా బ్యాగులో ఉంచిన రూ.20 వేల నగదు, సుమారు రూ.4 లక్షల 10 వేలు విలువ చేసే 58 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని తెలుసుకొని, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డీ ఎస్పీ సాయినాథ్ ఆదేశాల మేరకు కేసులు చేదించడంలో భాగంగా సాంకేతిక నిపుణులతో పాటు పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి శోధించగా దొంగతనానికి పాల్పడిన వారు పాత నేరస్తులుగా తేలడంతో శనివారం ఉదయం 10.30 గంటల సమయంలో ఓబనపల్లి కాలనీలోని ప్రభుత్వ పాఠశాల ముందు అ నుమానస్పదంగా ఉన్న ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి విచారించగా వారు నేరం చేసినట్లు అంగీకరించి, దొంగతనం చేసి, వారి ఇంటిలో దాచి వుంచిన 58 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేశారని, వారి వివరాలు మేకల దుర్గ, తోట లలిత, లలితగా గుర్తించడం జరిగిందన్నారు. కేసును 24 గంటల్లో చేదించినందుకుగాను డీఎస్పీ సాయినాథ్ రెండవ పట్టణ సిఐ నెట్టికంటయ్యను ఎస్ఐ ప్రసాద్ సిబ్బందిని అభినందించారన్నారు.




# అమ్మ జన్మనిస్తే.. హెల్మెట్ పునర్జన్మనిస్తుంది...



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుందని,హెల్మెట్ లేని ప్రయాణం ఖచ్చితంగా యమలోకానికి సోపానమని, రహదారి భద్రతా సూత్రాలు పాటించడం మన జీవితాలకు రక్షణ అని పెళ్లకూరు మండల ఎస్సై కె.నాగరాజు అన్నారు.ఈ సందర్భంగా అయన మీడియా తో మాట్లాడుతూ ప్రతి రోజు ద్విచక్ర వాహన దారులకు, రోడ్డు భద్రతా నియమాలు, హెల్మెట్ ప్రాముఖ్యత గురించి ప్రజలకు ప్రతి రోజు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరూ రహదారి సూత్రాలు పాటించి ప్రమాద రహిత పెళ్లకూరు మండలంగా నిలపాలని ఆయన కోరారు.మద్యం సేవించి వాహనాలు నడుపరాదని,ద్విచక్ర వాహన దారులు డ్రైవింగ్ చేసేటప్పుడు చాలా మంది నిర్లక్ష్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వలన ఘోరమైన ప్రమాదాలు జరుగుతున్నాయని,చాలా వరకు రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వలన జరుగుతున్నాయని తెలిపారు.డ్రైవింగ్ చేయి సమయంలో తమ కుటుంబాలను గుర్తించుకొని భాద్యుతాయుతంగా క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నివారించవచ్చని తెలిపారు.ఎక్కువ రోడ్డు ప్రమాదాలు వలన తలకు తీవ్రమైన గాయం తగిలి ఎక్కువ మంది మరణిస్తున్నారని తెలిపారు.హెల్మెట్ దరించడం వలన అటువంటి మరణాలు నుండి మనకు మనం కాపాడుకోగలం అని తెలిపారు.అలాగే డ్రైవింగ్ వృత్తి చాలా భాద్యతతో కూడుకున్నదని,కావున తమ ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు ఎదుటవారి ప్రాణాలు కాపాడుకోవాలని,అలానే మన ప్రాణాలు సైతం కాపాడుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్సై కె.నాగరాజు తెలియచేసారు.

## రైతుల విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మండల రైతులతో రైతు సమస్యలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎలక్ట్రికల్ ఎస్ఇ సురేంద్రనాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల రైతులు వచ్చి తమ తమ సమస్యలను ఎస్ఇ దృష్టికి తెలియజేశారు వారి వారి సమస్యలను సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడి సుబ్రహ్మణ్యం. ఏఏవో నాగేశ్వరరావు, ఏఈ వాసుదేవయ్య. విద్యుత్ అధికారులు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బహుళ జాతి సంస్థలకు సావిత్రమ్మ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపిక



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సెల్ జెకెసి, క్యాట్ పాయింట్, బెంగళూరుకు చెందిన ఫోక్ సాంగ్ వంటి బహుళ జాతి సంస్థలు సంయుక్తంగా శుక్రవారం జాబ్ మేళా నిర్వహించాయి. ఇందులో 126మంది విద్యార్థినులు మౌఖిక పరీక్షకు హాజరవగా 115 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ తెలిపారు. ఇందులో భాగంగా ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను చిత్తూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చేతుల మీదుగా అం దజేశారు. ఉద్యోగాలకు ఎన్నికైన విద్యార్థులను కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏఎం నరేంద్ర, ప్లేస్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ షమ్స్ అక్తర్, జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ బి తిరుకు మార్, అధ్యాపకులు డా" ఉషారాణి, ఇతర అధ్యాపక బృందం అభినందనలు తెలియ జేశారు.

## విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయాలంటే ఆట స్థలమే దిక్కు

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పూతలపట్టులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న





విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తినాలంటే ఆట స్థలమే దిక్కుగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 తరగతి నుండి 10 తరగతి వరకు సుమారు 650 పైగా విద్యార్థినీ,విద్యార్థులు చదువుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు జిల్లా విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు వసతులు గురించి పట్టించుకోకపోవడం చేత మధ్యాహ్న భోజనం తినే విద్యార్థులకు కూర్చుని తినే స్థలం లేక ఆట స్థలంలోనే తింటున్నారు. వర్షాకాలంలో ఆట స్థలంలో కూర్చుని తినలేక,ఎండాకాలంలో చెట్లు కింద మట్టిలో కూర్చొని తింటున్న పరిస్థితి తెలుస్తుంది. జిల్లా కలెక్టర్ వారు స్పందించి పూతలపట్టు హై స్కూల్ మధ్యాహ్నం భోజనం చేయడానికి తగిన వసతులు కల్పించాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీ ఎంఎస్ఎంఈ చైర్మన్‌కు ఘన సన్మానం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరే షన్ చైర్మన్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ రాష్ట్ర కార్యవర్గం శనివారం మంగళగిరిలోని కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా, పుష్ప గుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన శివశంకర్‌ను వారు అభినందించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ..రాష్ట్ర జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్‌కు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ గౌర అధ్యక్షుడు అలహరి సుధాకర్, అధ్యక్షుడు తోకల అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి. చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు వై. చంద్రమోహన్,తోట రమేష్, శ్రీరామ్ మల్లికార్జున, రామ శంకర్, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, పసుపులేటి శ్రీనివాస్, సిహెచ్.నరసింహ రాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు ఉచితంగా కొబ్బరికాయలు పంపిణీ

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలం చిటిపురాళ్ల పంచాయతీకి చెందిన ఉపసర్పంచి కమలాకర్ రెడ్డి కొబ్బరికాయలు తన సొంత నిధులతో ఉచితంగా పంపిణీ చేశారు తిరుపతి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి మాల వేసుకుని స్వామివారి దర్శనార్థం వెళుతున్న 200 పైగా భక్తులకి ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి తన చేతుల మీదుగా మధ్యాహ్నం సమయంలో తాను వంతు సాయం చేశాడు శ్రీవారి భక్తులు ఎక్కడెక్కడో నుండి నడిచి వస్తున్న భక్తులు కొబ్బరి నీళ్లు తాగి వెళుతూ సాయం చేసిన మీకు కృతజ్ఞతలు అని తెలిపి ఇలాంటి చిన్నపాటి సహాయం ఇంకా చేయాలని చెప్పారు. అలాగే వెంకటేశ్వర స్వామి మాల వేసిన భక్తులు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఆశీర్వాదాలు ఎప్పుడూ ఉండాలని ఏ దేవుడ్ని ప్రార్థిస్తాం అని చెప్పారు.



# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో లక్కమనేని మధు రికార్డు

### - శ్రీకాళహస్తి పట్టణంలో 1000 సభ్యత్వాలు పూర్తి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నేత లక్కమనేని మధు రికార్డు సృష్టించారు. వారం రోజులు వ్యవధిలో ఆయన వెయ్యికి పైగా సభ్యత్వాలు నమోదు చేయించారు. ఇటీవల ఆయన లక్ష రూపాయలు చెల్లించి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం పరిధిలో గల వార్డుల్లో తన అనుచరులతో కలిసి ముమ్మరంగా తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయిస్తున్నారు. తాను చేయించిన సభ్యత్వాలు వెయ్యి దాటడంతో శనివారం సాయంత్రం లక్కమనేని మధు తన కార్యాలయం వద్ద అభిమానులతో కలసి కేక్ కట్ చేశారు. ఈ కేక్ ను టీడీపీ అభిమానులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా లక్కమనేని మధు మాట్లాడుతూ శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సహకారంతో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. శ్రీకాళహస్తిలో రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేయించాలన్నదే తన ఆశయమన్నారు. టీడీపీలో సభ్యత్వ నమోదు తీసుకోవడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. టీడీపీలో సభ్యత్వం ఉన్న వారికి రూ.5 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశం వినియోగించు కోవాలని లక్కమనేని మధు కోరారు. ప్రతి ఒక్కరూ టీడీపీలో సభ్యత్వం తీసుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తన చివరి శ్వాస వరకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు అభివృద్ధి శ్రేయస్సు కొరకు పని చేస్తానని లక్కమనేని మధు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రవీంద్రబాబు. టిడిపి నాయకులు మదన్మోహన్ నాయుడు, 17వవార్డు టిడిపి మైనార్టీ నాయకులు సాజిద్. టిడిపి యువ నాయకులు సాలపాక్షి నవీన్. సోము. సుధాకర్. చరణ్. పవన్. వేణుగోపాల్ రెడ్డి. శ్రీనివాసులు. వంశి, గిరి. ప్రమోద్. భార్గవ్. పురుషోత్తం. అజయ్, హర్షద్, పట్టణంలోని పలు వార్డులకు చెందిన టిడిపి యువత. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ ఫెయిర్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఏపీ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని ఉన్న అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో చదువుతున్న 8, 9, 10 తరగతిలో విద్యార్థులకు మండల స్థాయి సైన్స్‌ఫెయిర్ మండల విద్యాశాఖ అధికారులు పి.లీలరాణి, బాలసుందరం, మండల నోడల్ హెడ్మాస్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాల నుండి ఇండివిజువల్ గ్రూప్ ,టీచర్ అను మూడు విభాగాల నుండి ఒక కత్యుత్తమ ప్రాజెక్టును మండల స్థాయికి తీసుకొచ్చారు. న్యాయ నిర్ణేతలుగాగా గవర్నమెంట్ జూనియర్ కళాశాల నుండి ఫిజిక్స్ లెక్చరర్ ఏ.ఎస్. వి కృష్ణారావు, జువాలజీ లెక్చరర్ ఎం హేమ ప్రియ, వ్యవహరించినారు. వచ్చిన ప్రాజెక్టులలో గ్రూప్ ప్రాజెక్ట్ నుండి ఉదయ్ కిరణ్,జడ్పీహెచ్ఎస్ దొడ్డి పల్లె పాఠశాల విద్యార్థికి ప్రథమ స్థాయి,ఈ పూజిత ఏ.పీ ఎస్ డబ్ల్యూ ఆర్ గురుకుల పాఠశాల విద్యార్థినికి ద్వితీయ స్థాయి,పవన్ అను విద్యార్థి జడ్పీహెచ్ఎస్ కోల మాసనపల్లె తృతీయ స్థాయికి రావడం జరిగింది. అదేవిధంగా ఇండిజువల్ కేటగిరీలో ఆశశ్రీ గురుకుల పాఠశాల మొదటి స్థాయి చరణ్ తేజ్ జడ్పీహెచ్ఎస్ దొడ్డిపల్లి పాఠశాల విద్యార్థికి ద్వితీయ స్థాయి గౌతమ్‌రెడ్డి జెడ్పి హెచ్ఎస్ పెంగరగుంట పాఠశాల తృతీయ స్థాయిలోనూ, టీచర్ కేటగిరీలో డి నాగేంద్ర, మాథ్స్ (ఎస్సే) జెడ్పిహెచ్ఎస్ దొడ్డిపల్లె ప్రథమ స్థాయిలను మహమ్మదుల్లా జడ్పీహెచ్ఎస్ ఉర్దూ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్‌కి ద్వితీయ స్థాయిలుగా రావడం జరిగింది. ప్రథమ ద్వితీయ తృతీయ స్థాయిలో వచ్చిన వారికి మండల విద్యాశాఖ అధికారులు నోడల్ హెచ్ఎం చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికెట్స్ మొక్కలను కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి లీలారాణి మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రాజెక్టు చేయడంలో బాగా శ్రమించారన్నారు. జిల్లాస్థాయి సైన్సు ఫైర్ ప్రదర్శన ఈనెల 31న జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కోలమాసనపల్లె పాఠశాల హెడ్మాస్టర్ ఈశ్వర ప్రసాద్, జడ్పీహెచ్ఎస్ దొడ్డిపల్లె హెడ్మాస్టర్ నేతాజీ,గవర్నమెంట్ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ షంషీర్,గైడ్ టీచర్స్ సిఆర్‌పిలు రంజిత్ కుమార్, గీత, హరిబాబు పాల్గొన్నారు.

## ఎంపీడీఓపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా, గాలివీడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పై జరిగిన దాడికి నిరసనగా శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పెద్ద పంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ, ఈవోఆర్ డి, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది నల్ల బాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై పంచాయతీరాజ్ ఉద్యోగస్తులకు మనోధైర్యాన్ని కలిగిస్తూ, సత్వరమే స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పెద్దపంజాణి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సుడిగాలి పర్యటన



**కేవీబీ పురం, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని బుచ్చినాయుడు కండ్రిగ, వరదయ్యపాలెం, సత్యవేడు మండలాల్లోని హాస్టళ్లలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పర్యటించీరు. విద్యార్థులకు ఆహారం గురించి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని విద్యార్థులకు వెంటనే పరిష్కరిస్తారని భరోసా ఇచ్చారు అలాగే అధికారులకు ఈ మధ్యకాలంలో తుఫాన్ వలన దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఆళ్ల మడుగులో టాస్క్ ఫోర్స్ తనిఖీలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆళ్లమడుగు ఆరోగ్య ఉప కేంద్రంలో శనివారం కేంద్ర కుటుంబ నియంత్రణ వారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన ఉత్తర్వుల మేరకు జిల్లా స్థాయి అధికారుల ఆధ్వర్యంలో జిల్లా గణాంక గణాంకాధికారి వి జార్జి తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా ఆన్లైన్లో నమోదవుతున్న రిపోర్టులను, క్షేత్రస్థాయిలోని రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేయుచున్న ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన కార్యక్రమాలు, జెఎస్ వై, జేఎస్‌కేలు వంటి అమలు జరుగుతున్న తీరు,ను క్షుణ్ణంగా పరిశీలించారు. గర్భిణీయులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. కిషోర్ బాలికలు 10-19 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు హిమోగ్లోబిన్ వంటి పరీక్షలు తీరును పరిశీలించారు. హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్, చిన్నపిల్లల గ్రామీణ వైద్య సేవలు ఆన్లైన్లో పొందుపరిచిన తీరును , రికార్డులో నమోదైన వ్యత్యాసాలను పరిశీలించారు. మారుమూల గ్రామాల్లో జరుగుతున్న ఆరోగ్య సేవలు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి ఆరోగ్య సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ పట్టు బాల కృష్ణారెడ్డి, మోహన్ మురళి, ఎం ఎల్ హెచ్ డి పద్మ జయంతి గజేంద్ర, నాని, ఏఎన్ఎం రేవతి ఆశాలు రోసమ్మ, సుమతి, లతా, వసంత తదితరులు పాల్గొన్నారు.

## సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## టేలర్ హై స్కూల్ విద్యార్థులు ఘనంగా సైకిల్ ర్యాలీ



**కుప్పం,మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని టేలర్ హై స్కూల్‌లో ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 120 మందికి పైగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్డీఓ కే.శ్రీనివాసులు రాజు, టేలర్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు ర్యాలీని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ తన అనుభవాలు, ఆలోచనలను విద్యార్థులకు తెలియజేస్తూ.. లక్ష్యసాధనకు కృషి చేయాలని గెలుపోటములు సర్వసాధారణమని, పట్టుదల కృషితో ఏదైనా సాధ్యమేనని అన్నారు.డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు మాట్లాడుతూ సైక్లింగ్ చేస్తే పర్యావరణానికే కాదు. ఆరోగ్యానికీ మంచిది,ఎన్నో సూచనలు, మెలుకువలు విద్యార్థులకు బోధించారు. అనంతరం సైకిల్ రేసు నందు గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, టేలర్ హై స్కూల్ పూర్ విద్యార్థులు దయానిధి, సుదర్శన్, హఫీజ్, రూబీ, ప్రమోద్‌కుమార్ థౌసిఫ్, తోసిప్, ఎల్‌జి నాగార్జున మహమ్మద్ అహ్మద్, సురేష్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని శామంత మల్లాం పంచాయతీలో గ్రామ సచివాలయంలో తహసిల్దార్ ఎస్. నరసింహరావు ఆధ్వర్యంలో శనివారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులను మీ గ్రామాల్లో నిర్వహంచడం వలన మీ సమస్యలు పరిష్కారానికి మార్గం చూపిస్తుందని ఈ రెవిన్యూ సదస్సులో రైతులకు ఏదైన భూ సమస్యలు ఉన్న అదే విధంగా ఇతర సమస్యలు ఉన్న చట్టపరంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తెలుగు దేశం పార్టీ ఆయకట్టు అధ్యక్షులు సుబ్రమణ్యం, సర్పంచ్, ఆనంద్, విఆర్‌ఓలు ‘ సర్వేయర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై ప్రత్యేక సమీక్ష



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** అంగన్వాడి పిల్లలందరికీ జనన ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డులు జారీ చేసేందుకు అంగన్వాడీ టీచర్లు గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శులు సంయుక్తంగా కలిసి పనిచేయాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీపీ రెడ్డప్ప, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి సంయుక్తంగా అంగన్వాడి లపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు అంగన్వాడీలలోని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి అంగన్వాడీ పిల్లలకు ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసే విధంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని ఎంపిడివో తెలిపారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ శారద, లత గీతమ్మ,అంగన్వాడీ టీచర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయాభివృద్ధికి శ్రమిస్తున్న వేనాటి రామచంద్ర రెడ్డి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న హిందూ దేవాలయాలు అభివృద్ధి చేయడంలో తనవంతు సహాయ సహకారాలు అందించి శ్రమించడంలో నేనున్నాను అంటూ ముందుండే నాయకుడు మాజీ టీటీడీ బోర్డు సభ్యులు వేనాటి రామచంద్ర రెడ్డి, శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం చైర్మన్‌గా అభివృద్ధి చేయడంలో కీలకంగా పనిచేసిన వేనాటి రామచంద్ర రెడ్డి ప్రస్తుతం పట్టణ ప్రాంతంలో చెంగాళ్ళమ్మ ఆలయానికి సమీపంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడం కోసం శ్రమిస్తున్నారు. ఆలయ ఆవరణం లో అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను ఆయన సొంత నిధులు ఖర్చుచేసి పనులను పూర్తి చేస్తున్నారు, ఆలయానికి రంగులు వేయించి అదనపు హంగులు తీసుకువస్తు న్నారు. ఇప్పటి కె ఇక్కడ చేస్తున్న పనుల్లో ఆలయం ఎదుట ఏర్పాటు చేసి ఉన్న ధ్వజ స్తంభం కు మెరుగులు దిద్దించి ప్రత్యేక ఆకర్షణగా మార్పు చేశారు, ఇక్కడ అయ్యప్ప స్వామిని దర్శిం చుకునే ప్రతి అయ్యప్ప భక్తుడు శబరిమలైలో అయ్యప్ప స్వామిని దర్శించుకున్న అనుభూతి కలిగే విదంగా ఇక్కడ ఆలయాన్ని వేనాటి రామచంద్ర రెడ్డి దగ్గరుండి అభివృద్ధి పనులను జరిపిస్తు న్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయంకి వచ్చే భక్తుల కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

## ప్రపంచ తెలుగు సభల్లో తులసినాథం నాయుడు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసినాథం నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషా రక్షణ గురించి పలువురికి వినతిపత్రం అందించారు. అందులో భాగంగా ప్రముఖ ప్రజా కళాకారుడు గోరటి వెంకన్నకు, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి చేపడుతున్న కార్యక్రమాలు నివేదికను, నీతిపద్యాలు పుస్తకాలు అందించారు.

# ముగిసిన జాతీయ గిరిజన సాంస్కృతిక ఉత్సవాలు





**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్వీ యూనివర్సిటీలోని శ్రీనివాస ఆడిటోరియం నందు గత రెండు రోజులుగా బంజారా జన్ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మూడే హరి చౌహన్ నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పుంగునూరు నియోజక వర్గం ఇంచార్జ్ మురళీమోహన్ యాదవ్,ఎస్వీ యూనివర్సిటీ ఉపకులపతి అప్పారావు, బీసీ నాయకులు లోకల్ లీడర్లు తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ స్వామి హాథీరామ్ బావాజీ యొక్క జీవిత చరిత్ర ఘనంగా చెప్పడం జరిగింది. అలాగే హథి రామ్ బావాజీ, శ్రీ వెంకటేశ్వర స్వామి పాచికలు ఆడిన సందర్భంగా వారు తిరుమలకు ఎలా వచ్చారు వారి యొక్క జీవన గమనం, హథిరామ్ బావాజి తిరుమలలో జీవ సమాధి ఎలా అయ్యారు. అన్న వాటిపై కళాకారులు నాటక రూపంలో తెలియజేశారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర స్వామి యొక్క భక్తి భావభరితమైన నాటకాలు, అన్నమయ్య సంకీర్తనలు, భరతనాట్యం, కూచిపూడి, సాంస్కృతిక, జానపద కళలు, మహాభారతం మొదటి ఘట్టం, కోలాటాలు, భజనలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ.. బంజారాల యొక్క సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని,వారు చరిత్రలోనే ఎన్నో శతాబ్దాలగతం యుద్ధ వీరులని,మహారాజులని అన్నారు. టిప్పు సుల్తాన్ పై 17 సార్లు దండయాత్ర చేసి ఓడని వీరుడు బంజారా చక్రవర్తి పృధ్వీరాజ్ చౌహాన్ అని కొనియాడారు.అలాంటి బంజారాల ముద్దుబిడ్డ హథిరాం బావాజీ యొక్క జీవిత చరిత్ర గొప్పదని, ఆయన జీవితం బంజారాలకు ఆదర్శమని,ఆయన వంశస్థులు అయినటువంటి బంజారాలు చాలా గొప్పవారని తెలియజేశారు. అనంతరం"బంజారా జన్ సంఘ్" వ్యవస్థాపక అధ్యక్షుడు మూడే హరిచౌహాన్ నాయక్ మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందజేయాలనే ఉద్దేశంతో, అలాగే వాటి గొప్పతనాన్ని సమాజానికి తెలియ చేయాలనే ఉద్దేశంతో తాము ఈ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. బంజారా జన్ సంఘ్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో చివరగా కళాకారులు, గురువులు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారిని ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేసి వారిని గౌరవించారు. ఈ కార్యక్రమంలో బంజారా జన్ సంఘ్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ నాయక్,తిరుపతి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్, వినోద్ రాథోడ్, ప్రియాంక నాయక్, హేమంత్ నాయక్, నాగేంద్ర నాయక్, కిషోర్ నాయక్, లలిత, హరినాయక్, లచ్చి రామ్ నాయక్,తదితర గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

**తడ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2025 సంవత్సరం జనవరి 17,18,19 తేదీల్లో నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ పక్షుల పండగ ఏర్పాట్లు వేగవంతం చేశారు పక్షుల పండుగ సూళ్లూరుపేట జూనియర్ కళాశాల మైదానంతో పాటు నేలపట్టు, ఆటకానితిప్ప, బీములవారి పాళెం, ప్రాంతాలను కేంద్రంగా చేసుకొని మూడు రోజులపాటు ఫ్లెమింగో ఫెస్టివల్ పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి అందులో భాగంగా శనివారం బీములవారి పాళెం పులికాట్ సరస్సు వద్ద ఏర్పాట్లను తడ మండల ఎంపీడీవో ఎన్ విజయకుమార్, తహసిల్దార్ శరత్ బాబు పరిశీలించి ఇరకం,బీములవారిపాళెం మత్స్యకార నాయకులతో మత్స్యకారులతో సమావేశమయ్యారు. పక్షుల పండుగ సందర్భంగా మూడు రోజులపాటు బీములవారిపాళెం పులికాట్ సరస్సులో విహారయాత్రగా బోటింగ్ నిర్వహిస్తారు అందుకోసం మత్స్యకార సోదరులు పడవలను ఏర్పాటు చేయవలసిందిగా అధికారులు కోరారు. అయితే గతంలో మత్స్యకారులకు పడవలను ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వం నగదు ఇంకా చెల్లించకపోవడంతో మత్స్యకార సోదరులు పాత బకాయిలు చెల్లించాలని, ప్రస్తుతం పడవలకు ముందుగా అడ్వాన్సు ఇవ్వాలని అధికారులు కోరారు దీంతో మత్స్యకార సంఘాల నాయకులు కలగజేసుకొని పై విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. ఈ విషయాన్ని పడవల యాజమాన్యం సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఫిష్ నర్రీస్ డిడి నాగరాజు, ఎంపీడీవో విజయ్ కుమార్,





ఎమ్మార్వో శరత్ బాబు, ఎఫ్ డి ఓ మహిజ, మత్స్యకార నాయకులు బొమ్మన్ పళని, బొమ్మన్ శ్రీధర్, బొమ్మన్ ఏకాంబరం, జైపాల్, బీవీ పాలెం ఎంపీటీసీ రమేష్, బీవీ పాలెం సర్పంచ్ కోడి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 24 (7) కు విజయం విద్యార్థులు ఏడుగురు ఎంపిక

### - విజయం విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ బహుళ జాతి సంస్థ అయిన 24 (7)కు విజయం విద్యార్థులు 7మంది ఎంపికయ్యారని విజయం విద్యా సంస్థ అధినేత డాక్టర్ ఎం తేజో మూర్తి తెలిపారు. శనివారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తేజ మూర్తి మాట్లాడుతూ గత రెండు రోజులుగా నిర్వహించిన కళాశాల ప్రాంగణ ఎంపికలో ఆన్లైన్ అసెస్మెంట్, ఇంగ్లీష్ ప్రొఫెన్ సి టెస్ట్ హెచ్ ఆర్ రౌండు ప్రక్రియల ధార్వా నిర్వహించిన తుది ఎంపికకు తమ విద్యార్థులు ఎం షర్మిల బీసీఏ, ఎన్ శిరీష రెడ్డి బీసీఏ, ప్రత్యూష బీసీఏ (ఎఐ), జే కావ్య శ్రీ బీఎస్సీ బయో టెక్నాలజీ, ఆర్ పూజిత బిబిఎ, కేఎం పూజిత బీసీఏ, బి వర్గ బీసీఎ చదువుతున్న విద్యార్థులు ఏడు మంది ఎంపికయ్యారు అని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ. 2,40,0000 వార్షిక వేతనంగా అందిస్తారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు.



## వన వేణుగోపాలస్వామికి పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడి పల్లి- ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణు గోపాల స్వామికి శనివారం విశేష పూజలుఅత్యంత వైభవంగా జరిగాయి. వన వేణు గోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది.

## మహిళ మెడలో 3 సవర్లు బంగారు సరుడు అపహరణ.

**తడ మేజర్ న్యూస్:** పట్టణంలో నిప్పు ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న ఓ దుకాణంలో చికోలు లక్ష్మి అనే మహిళ దుకాణం ముందు నిలబడి ఉండగా సూళ్లూరుపేట నుండి చెన్నై వైపు వెళ్లే ఓ వ్యక్తి దుకాణం కూల్ డ్రింక్ అడగడంతో ఆ మహిళ కూల్ డ్రింక్ తీసుకోవడానికి దుకాణం లోపలికి వెళ్ళు సమయంలో బైక్ పై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి మహిళ వెనక నుండి ఆమె మెడలో ఉన్న ఇప్పుడు సవర్ల బంగారు సరుడును అపహరించుకొని వెళ్లాడని బాధితరాలు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు వెంటనే స్పందించిన ఎస్సై కే కొండప నాయుడు తడ మండలంలోని సిసి ఫుటేజ్ లను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

**ముఖ్య ముఖ్యఅతిథిగా ఆర్ కృష్ణయ్య... ఏపి అధ్యక్షులుగా వై.నాగేశ్వరరావు ఏపి ప్రధాన కార్యదర్శిగా వి.జగన్నాథం**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గంలో ఏపి అధ్యక్షులుగా వై.నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దుల వెంకట కోటయ్య, ప్రధాన కార్యదర్శిగా వి.జగన్నాథం, అలాగే జిల్లా అధికార ప్రతినిధిగా కొండా రామారావు, జిల్లా అధ్యక్షులుగా తురకా అమర్నాథ్, జిల్లా ఉపాధ్యక్షులుగా అట్ల కిషోర్ గౌడ్, జిల్లా ఉప కార్యదర్శిగా నీలం వెంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ బాషీర్బాగ్ ప్రెస్‌క్లబ్ నందు జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వై.నాగేశ్వరావు ఆదేశాలతో జాతీయ బిసిసంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ యలగాల నూకానమ్మ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గానికి చెందిన మద్దుల వెంకట కోటయ్య యాదవ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీరాబాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా వి.జగన్నాథం అలాగే జిల్లా అధికార ప్రతినిధిగా కొండా రామారావు, జిల్లా అధ్యక్షులుగా తురకా అమర్నాథ్, ఉపాధ్యక్షులుగా అట్ల కిషోర్‌గౌడ్, జిల్లా ఉపకార్యదర్శిగా నీలం వెంకటేశ్వర్లను బీసీ నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో బీసీ సంఘం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కరోనా సమయంలో తన సొంత డబ్బులతో ఎంతో మందికి ఆర్థిక సహాయం, వేలాది మందికి అన్నదానం చేశారని, బీసీసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏపిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మద్దుల వెంకట కోటయ్య యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగన్నాథం చేసిన సేవలను కొనియాడుతూ అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పదవుల్లో నియమించామన్నారు.



నూతన కార్యవర్గం రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్యకు రాష్ట్ర బీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమసంఘ ప్రెసిడెంట్ వై.నాగేశ్వరరావు, రాష్ట్ర ఇంచార్జి యలగాల నూకానమ్మలు పాల్గొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ నూతన ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ బీసీల కోసం తాము చేస్తున్న పనిని గుర్తించి నాపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియ మించడం నాకు మరింత బాధ్యత పెంచినట్లుగా భావిస్తూ నా బాధ్యతను తెలుగు దేశం పార్టీ బలోపేతానికై కృషి చేస్తానని, అలాగే బీసీల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తానని బీసీల అభ్యున్నతకై పేదరికంతో విద్యలో వెనుకబడిన బీసీలకు తాము చేయూత అందిస్తామని, ఆర్థికంగా, రాజకీయంగా అన్నివిధాలా బిసిల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి సబ్ డివిజన్‌లో ఎస్పీ తనిఖీలు

**బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచన**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి సబ్ డివిజన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు శుక్రవారం రాత్రి పరిశీలించి తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గాంజా, జూదం, ఐడి లిక్కర్, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. రౌడీ షీటర్స్, ట్రబుల్ మాంగర్స్‌పై ప్రత్యేకంగా నిఘా, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపి పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. అక్రమ రవాణాలను పూర్తిగా అరికట్టాలి పాల్పడే వారిపై క్రమినల్ కేసులకు నమోదు చేయాలి. అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ విధులు పెంచాలి. అనుమానితులు, పాత నేరస్తులుపై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, తనిఖీలు చేయాలన్నారు. సైబర్ నేరాలు పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ నిభందనలు, హెల్మెట్‌వాడకంపై పూర్తి స్థాయిలో చైతన్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో మెరుగైన ట్రాఫిక్ వ్యవస్థ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో, బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలని సిబ్బందికి సలహాలిచ్చారు. వార్షిక తనిఖీలలో భాగంగా శ్రీకాళహస్తి సబ్ డివిజన్ టౌన్‌పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.



శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ చేయడంలో స్థానిక సమస్యలు, సవాళ్లను గురించి స్థానిక పోలీసు అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించడంలో అమలు చేయవలసిన కార్యాచరణల గురించి దిశా నిర్దేశం చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. శ్రీకాళహస్తి నగరం కూడా ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమని ఇక్కడకు వచ్చే భక్తుల మనోబావాలు దెబ్బ తినకుండా వారికి ఎలాంటి ఇబ్బందికర వాతావరణం కలగకుండా మెరుగైన సేవలను అందించాలన్నారు. శ్రీకాళహస్తి దేవాలయం అధికారులతో సమన్వయం చేసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు తేసుకోవాలని అధికారులను ఆదేశించారు. యాత్రికుల ముసుగులో నేరాలు జరిగే అవకాశం ఉన్నందు న స్థానికంగా ఉన్న లాడ్జిలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తూ పాత, కొత్త నేరస్తులు, అనుమానితులు, కదలికలపై గట్టినిఘా ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కాపాడాలన్నారు. గాంజా, మత్తుపదార్థాల వంటి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు అందే ఫిర్యాదులను నిష్పక్షపాతంగా నిజాయితీగా విచారించి, ఇరుపక్షాల సమక్షంలో ప్రారంభంలోనే పరిష్కరించి గ్రూపు తగాదాలు ఏర్పడకుండా చూడాలన్నారు. ఫిర్యాదుల విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ అధికారులను హెచ్చరించారు. శాంతి భద్రతలపరిరక్షణకు గస్తీని ముమ్మరం చేయాలని అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, రక్షక వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహించేటట్లు అదనంగా నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేస్తూ వారిని తరచుగా అప్రమత్తం చేయాలని, డయల్-112 ఫిర్యాదులు పట్ల తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని విధుల పట్ల అంకిత భావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ జవాబుదారీగా ఉండాలన్నారు.

క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ, ఎల్.సుబ్బరాయుడు అన్నారు. అనంతరం స్టేషన్ పరిపాలన సౌలభ్యం కోసం ఆధునిక రించిన కంప్యూటర్ రూమ్ను ప్రారంభించారు. పోలీస్ క్యాంటీన్ తనిఖీ చేసి ఇంకా పోలీస్ కుటుంబాలకు కావలసిన నిత్యవసరాలు వస్తువులను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి. శ్రీకాళహస్తి డిఎస్పి కె.నరసింహ మూర్తి, సి.ఐలు సుబ్రమణ్యం డి.సి.ఆర్.బి, గోపి శ్రీకాళహస్తి వన్ టౌన్, ఎస్.ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జగన్ నిర్ణయాల కారణంగా విద్యుత్ శాఖ కుదేలైంది

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్ణయాల మేరకే నాశనం అయిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమహన్‌లు విమర్శించారు. శనివారం సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో సోలార్ ప్లాంట్ల పై దాడి, చట్ట విరుద్ధంగా పిపిఎల్ రద్దు చేయడం కారణంగా 7 వేల మెగా ఓట్ల విద్యుత్తు కోల్పోవడం జరిగిందన్నారు. ఇందుకు కారణమైన జగన్ మోహన్ రెడ్డి ఇంటి ముందు వైసిపి నాయకులు ధర్నా చేయడం పోయి కరెంటు ఆఫీసు వద్ద ధర్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు..విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరులో ధర్నాలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 200 యూనిట్లు కంటే తక్కువగా వాడుతున్న పేదలకు ఎటువంటి చార్జీల పెంపు చేయలేదని స్పష్టం చేశారు, ఇది కూటమి ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శమని తెలిపారు వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించి ప్రభుత్వంపై వ్యతిరేకత తీసుకురావడానికి ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వైసీపీని నమ్మే ప్రసక్తిలో లేరని హెచ్చరించారు. ప్రజలు చైతన్యవంతులయ్యారని మీ తప్పిదాలను మీ అన్యాయాలను వారు బాగా తెలుసుకున్నారని గుర్తు చేశారు. ఇకనైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకొని మెలగడం నేర్చుకోవాలని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల, జిల్లా ప్రధానకార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, నాయకులు పాల్గొన్నారు.




జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
| --- | --- |

## రెవెన్యూ సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కారం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రెవెన్యూ పరమైన భూ సంబంధ సమస్యలు గ్రామస్థాయిలోని పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టబోను న్నట్లు తాసిల్దార్ నాగరాజు తెలిపారు. కార్వేటినగరం మండలం గాదంకి రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. రెవెన్యూ అధికారులు గ్రామంలోని ప్రజలకు సంబం



ధించిన రెవెన్యూ సంబంధిత,భూములకు సంబంధించిన,కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ,సర్వే, మ్యుటేషన్ తదితర సమస్యలు ఉంటే వారి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించిన రోజు అర్జీలు స్వీకరించి పరిష్కారం అప్పటికప్పుడే పరిష్కారం ఐతే పరిష్కారం చూపాలని,లేని పక్షంలో 45 రోజులలో నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని తెలిపారు.ఫ్రీ హోల్డ్ మరియు సెక్షన్ 22ఎ తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో రెవెన్యూ అధికార యంత్రాంగం పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగ పడుతుందని, రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఉదాహరణకు సర్వే, అడంగల్, 1-బి రికార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్, పేరు సవరణ తదితర పత్రాలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని,ఆ రోజు మినహా మిగిలిన రోజులలో వచ్చే అర్జీలకు నిర్దేశిత రుసుములు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా .రెవెన్యూ సదస్సులలో అర్జీలు రాయడానికి రాని వారి కొరకు ప్రత్యేకంగా అర్జీలు రాసేందుకు ఏర్పాటు చేసామని అన్నారు. సదరు సదస్సులలో రెవెన్యూ అంశాలే కాకుండా ఏవైనా ఇతర సమస్యల అర్జీలు వస్తే వాటిని కూడా స్వీకరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజు, సర్వేర్ బాబు, ఆర్ ఐ కిరణ్ కుమార్, సబ్ రిజిస్టర్ సత్యప్రసాద్, రైతులు అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ జనార్దన్ రాజు మనమరాలు జన్మదిన వేడుకలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం పంచాయతీ కృష్ణాపురం గ్రామానికి నిఖితరాజు జన్మదిన సందర్భంగా రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భర్త హేమంత్ రాజు తండ్రి మురళీకృష్ణ, తల్లి ఎం.జయశ్రీ తాత ఎక్స్ ఎంపీపీ రాష్ట్ర రైతు కార్యనిర్వాక కార్యదర్శి, యం.జనార్ధన్ రాజు అవ్వ జయమ్మ, ఆధ్వర్యంలో అన్నదానం కేకు ఏర్పాటు చేశ్యారు. ఈ కార్యక్రమానికి చంగల్ రాయ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, ఎక్స్ మండల పార్టీ అధ్యక్షులు వాసుదేవ రెడ్డి, సుబ్రమణ్యం, దేవస్థానం అధ్యక్షులు, రవి యాదవ్. జగన్నాథం టి ఎన్ టి సి ఉపాధ్యక్షులు సుమన్, మాజీ సర్పంచ్ సంధానం , మైనారిటీ కార్యదర్శి పరంధామం, మాజీ సర్పంచ్ రుక్కుబాబు, బూత్ కన్వీనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5న జరిగే హైందవ శంఖారావం విజయవంతం చేయండి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** జనవరి 5వ తారీఖు జరగబోవు హైందవ శంఖారావం కార్యక్రమంలో భాగంగా ఈరోజు కార్వేటిన గరం మండలంలో హైందవ శంఖారావా జన జాగరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి సంబంధించిన కర పత్రికలను ప్రతి ఒక్కరికి అందించారు. ప్రచారం నిర్వహిం



చారు. ఈ కార్యక్రమంను కార్వేటి నగర కండ కన్వీనర్ రోశయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ప్రత్యేకించి ప్రతి ఒక్క హిందూ సోదరుడు హైందవ శంఖారావాన్ని దిగ్విజయ పరచాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగర కండ సహా కన్వీనర్ రోహిత్ రాజు, మనోహర్ రెడ్డి, ఎస్ ఎస్ ఎఫ్ ధర్మ ప్రచారక్ కృష్ణయ్య , మాజీ మండల బిజెపి అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, బిజెపి మండల అధ్యక్షులు కుమార్ రాజు, యువరాజు, సొంతన వర్మ, గోపి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మ విభూషణ్ రతన్ టాటా జయంతి వేడుకలు

**తడ, మేజర్ న్యూస్:** పద్మ విభూషణ్ రతన్ టాటా జయంతిని పురస్కరించుకుని తడ మండలం మాంబట్టు సెజ్ నందు గల టాటా కెమికల్స్ సిబ్బంది శనివారం మన్నారుపోలూరు గ్రామంలో నందు వున్న రైస్ ఎ చైల్డ్ అనాథ పిల్లల ఆశ్రమంలో ఫౌండర్ నెల్సన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం



చారు. అనంతరం నెల్సన్ మాట్లాడుతూ రతన్ టాటా జయంతిని మా ఆశ్రమంలోని అనాధపిల్లల మధ్యలో జరుపుకోవడం చాలా సంతోషాన్నిచ్చిందని టాటా కెమికల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. టాటా కెమికల్స్ నుండి వచ్చిన సిబ్బంది అనాధ పిల్లలతో కాసేపు ముచ్చటించారు.అంతేకాకుండా పిల్లలకు అవసరమైన చదువుకు సంబంధించి సామాగ్రీ, బట్టలు, దుప్పట్లు, బియ్యం అందించారు. టాటా యాజమాన్యం మాట్లాడుతూ అనాధ పిల్లల కోసం రానున్న రోజుల్లో ప్రతీ నెల మా వంతు సహకారం అందిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టాటా సిబ్బంది తో పాటు అనాధపిల్లలు ఉన్నారు.

# చార్టెడ్ అకౌంటెంట్ జాబితాలో మరో ఇద్దరు పలమనేరు సిఏలు





**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని శుక్రవారం ఐసిఏఐ విడుదల చేసిన చార్టెడ్ అకౌంటెంట్ ఫైనల్ పరీక్ష ఫలితాల్లో పలమనేరుకు పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పలమనేరుకు చెందిన రిషబ్ ఓస్వాల్ మొదటి ర్యాంకు సాధించాడు. పలమనేరు పట్టణానికి చెందిన శశి శ్రీనివాస్ సీఏ ఫైనల్‌లో ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యాడు. చిన్ననాటి నుంచి వీరిద్దరూ స్నేహితులు ఎల్‌కెజి నుండి 10వ తరగతి వరకు ఈ మాస్ హై స్కూల్లో నందు విద్యను అభ్యసించారు. చిన్న నాటి నుండి ఇద్దరు చదువులో చురుగ్గా ఉండేవారు. ఐసిఎస్‌సి బోర్డు 10వ తరగతిలో 97 శాతం 96 శాతంతో ఈమాస్ స్కూల్లో రికార్డు సృష్టించారు. ఇక ఇంటర్మీడియట్ నుండి సీఏ వరకు గుంటూరు మాస్టర్ మైండ్స్‌లో ర్యాంకుల పరంపర కొనసాగిస్తూనే వచ్చారు. సిఎ ఫౌండేషన్‌లో ఆల్ ఇండియా 1, 2, సీఎంఎ ఫౌండేషన్‌లో ఆల్ ఇండియా 1,3 సీఏ ఇంటర్‌లో ఆల్ ఇండియా 8,10 సీఎంఏ ఇంటర్‌లో ఆల్ ఇండియా 1,3 ర్యాంకులు సాధిస్తూ పలమనేరు ఖ్యాతిని దేశస్థాయిలో తీసుకుని వెళ్లి కలకత్తాలో ఇద్దరికీ 2సార్లు ఆ రాష్ట్ర గవర్నర్ చేతులు మీదుగా సన్మానం చేయించుకున్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూసీ. ఏ ఫైనల్ లో కూడా ప్రధమ ర్యాంకును రిషబ్ సాధించడం పట్ల ప్రజలు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. సిఏ పాస్ కావడమే చాలా కష్టమని అటువంటిది ఫైనల్ లో ఇద్దరు పాస్ కావడం పలమనేరు కు గర్వకారణమని ఈ సందర్భంగా పలువురు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఇద్దరూ వరల్డ్ బిగ్ ఫోర్ కంపెనీ కేపీఎం జిలో ఇంటర్ పూర్తి చేశారు. ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులు చార్టెడ్ అకౌంటెంట్ జాబితాలో మరో ఇద్దరు పలమనేరు సిపిలు నిన్న ఐసిఏఐ విడుదల చేసిన చార్టెడ్ అకౌంటెంట్ ఫైనల్ పరీక్ష ఫలితాల్లో పలమనే రుకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పలమనేరుకు చెందిన రిషబ్ ఓస్వాల్ మొదటి ర్యాంకు సాధించాడు. పలమనేరు పట్టణానికి చెందిన శశి శ్రీనివాస్ సీఏ ఫైనల్ లో ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యాడు. చిన్ననాటి నుంచి వీరిద్దరూ స్నేహితులు ఎల్.కే.జీ నుండి పదవ తరగతి వరకుఈ మాస్ హై స్కూల్లో విద్యను అభ్యసించారు. చిన్న నాటి నుండి ఇద్దరు చదువులో చురుగ్గా ఉండేవారు. ఐసిఎస్‌సి బోర్డు పదవ తరగతిలో 97 శాతం ,96 శాతంతో ఈమాస్ స్కూల్లో రికార్డు సృష్టించారు. ఇక ఇంటర్మీడియట్ నుండి సీఏ వరకు గుంటూరు మాస్టర్ మైండ్స్ లో ర్యాంకుల పరంపర కొనసాగిస్తూనే వచ్చారు. సిఏ ఫౌండేషన్‌లో, ఆల్ ఇండియా ఒకటి రెండు. సీఎం ఎ ఫౌండేషన్ లో ఆల్ ఇండియా 1,3 సీఏ ఇంటర్లో ఆల్ ఇండియా 8,10 సీఎంఏ ఇంటర్లో ఆల్ ఇండియా 1.3 ర్యాంకులు సాధిస్తూ...పలమనేరు ఖ్యాతిని దేశస్థాయిలో తీసుకుని వెళ్లి, కలకత్తాలో, ఇద్దరికీ రెండుసార్లు ఆ రాష్ట్ర గవర్నర్ చేత సన్మానం చేయించుకున్నారు.అదే ఒరవడిని కొనసాగిస్తూ....సీఏ ఫైనల్ లో కూడా ప్రధమ ర్యాంకును రిషబ్ సాధించడం పట్ల ప్రజలు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.సిఏ పాస్ కావడమే చాలా కష్టమని, అటువంటిది ఫైనల్ లో ఇద్దరు పాస్ కావడం పలమనేరు కు గర్వకారణమని, ఈ సందర్భంగా పలువురు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.ప్రస్తుతం ఇద్దరూ వరల్డ్ బిగ్ ఫోర్ కంపెనీ కేపిఎంజిలో ఇంటర్న్ పూర్తి చేశారు.ఇద్దరు విద్యార్థుల తల్లిదండ్రులు రాజేష్ ఓస్వాల్, భగీరధి లక్ష్మీపతి వ్యాపారస్తులు కావడం గమనార్హం.

## మహిళా కిసాన్ రైతులతో సమన్వయ సమావేశం

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని కాగతి గ్రామపంచాయతీలో ఐయఫ్ సి క్లస్టర్ సమీకృత వ్యవసాయరంగంపై మహిళా కిసాన్ రైతులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి, జిల్లా డిఆర్‌డిఎ ఏపిఎం, ఎఫ్‌పిఓ వెంకట్రమణ హాజరు అయ్యి ఐఎఫ్‌సి క్లస్టర్ ను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రతి కుటుంబానికి అనేక రకాల జీవనోపాదులు కల్పించి వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నారు. ప్రతి మహిళ మహిళా కిసాన్‌గా మారి, ఎఫ్.పి.ఓ లో సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ సమావేశానికి కార్యదర్శి, స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతులు, గ్రామసంఘం ప్రతినిధులు, మండల ఏపీఎం, సిసి, ఫార్మా మిత్రాలు, వివోఏ. ఎఫ్‌సిసిఆర్‌పిలు రైతులు పాల్గొన్నారు.





## వృద్ధాశ్రమంలో జనవిజ్ఞాన వేదిక అన్నదానం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వృద్ధులకు భోజనాలు పంపిణీ చేశారు. శనివారం మధ్యాహ్నం ఓం సాయిరాం చారిటీస్ వృద్ధుల ఆశ్రమము నందు యుఎస్ఎ లో నివసిస్తున్న జెవివి గౌరవ అధ్యక్షులు పురుషోత్తమరావు అల్లుడు వి నరేష్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమం నందు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్ర ప్రసాద్, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, విశాలాక్షి, రాధమ్మ, గుర్రం విజయబాబు, ప్రభాకర్,సుబ్బారావు, ఇబ్రహీం, శ్రీనివాసులు, ఆశ్రమం కార్యనిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సవితను కలసిన లాయర్ రవి

**పలమనేరు, మేజర్ న్యూస్:** సంచారజాతుల అభివృద్ధి కేంద్రప్రభుత్వం సోషల్ జస్టిస్ మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన సీడ్ పథకం (స్కీమ్ ఫర్ ఎకనామిక్ ఎంపవర్మెంట్ ఆఫ్ డి-నోటిఫైడ్, నోమేడిక్ అండ్ సెమీ-నోమేడిక్ ట్రైబ్స్) ద్వారా బి.సి-ఎ లోని అత్యంత వెనుకబడిన కులాల వారికి 4 విభాగాల్లో లబ్ధి చేకూర్చడం జరుగుతుందని ఈ మేరకు బీసీ సంక్షేమ ద్వారా ఏపీ లోని అన్ని జిల్లాలకు ఉత్తర్వు జారీ చేసినారు. అన్ని జిల్లాలలోని ఎంపీడీఓ.లు ఈ సర్వే చేసి జిల్లా అధికారులకు అందజేయాలి. జిల్లా అధికారులు ఎ.పి. బి.సి. మంత్రిత్వ శాఖకు పంపిస్తే ఎ.పి ప్రభుత్వం సంచారజాతులు 32 కులాలకు నోమేడిక్, సెమీ- నోమేడిక్, డి-నోటిఫైడ్ ట్రైబ్స్ కులధృవీకరణ పత్రాలు మంజూరు చేస్తారు. ఈ లిస్టును కేంద్రప్రభుత్వానికి పంపిస్తే, కేంద్రప్రభుత్వంలోని సోషల్ జస్టిస్ మంత్రిత్వ శాఖ ఎం.బి.సి.ల అభివృద్ధికి ప్రణాళిక చేసి నాలుగు విధాలుగా, ఇల్లు లేని వారికి ఇండ్లు, వ్యాపారము కొరకు ఋణాలు, చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు పొందేందుకు కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తారు. కానీ అన్ని జిల్లాలలోను ఈ



సర్వే నత్తనడకన సాగుతుంది. కొన్ని జిల్లాలలో ఇంకా ప్రారంభం కానే లేదు. అధికారులకు ఈ కులాల పైన అవగాహన లేదు. మాపై దయవుంచి ఈ సర్వే త్వరితగతిన జరిగేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలనిదాసరి రిజర్వేషన్ పోరాట సమితి, సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు, పూసల రవి, టిడిపి బీసీ దాసరి సాధికార సమితి జిల్లా అధ్యక్షులు కోలా జయచంద్ర కోరారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు రాళ్ళబూదు గూరు రెవిన్యూ పరిధిలోని గ్రామా లకు సంబంధించిన రైతుల కొరకు శనివారం రెవెన్యూ సదస్సును మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు మండల తహశీల్దారు జి.శివయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతుల భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని రైతులు తమ భూమికి సంబంధించిన వివిధ రకాల ఫిర్యాదులను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్క రించుకోవాలని తెలిపారు. మండల తహశీల్దారు జి.శివయ్య మాట్లాడుతూ రైతుల భూమికి సంబంధించిన ముటేషన్,రీ సర్వే 22ఎ,ఆర్ ఓ ఆర్ ల్యాండ్ గ్రాబింగ్, ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ మొదలైన సమస్యలపై ఎలాంటి సమస్యలు ఉన్న అర్జీ రూపంలో తెలిపితే తక్షణం పరిష్కారం చూపుతామన్నారు. ఈ రెవెన్యూ సదస్సు ద్వారా రైతుల నుండి అర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాళ్ళబూదుగూరు ఎస్సై నరేష్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, వీఆర్వో ప్రకాశ్, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, సర్పంచ్ లక్ష్మి మురుగేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్, బసవరాజు, మాజీ సర్పంచ్ చెంగారెడ్డి, బిఎస్ఎన్ఎల్ మురళి, కుమార్, శివన్న, నారాయణ మరియు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న మంత్రి సవిత

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ఏపీ బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనా నంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# కియోస్క్ మిషన్లతో సులభతరంగా విరాళాలు

**50 రోజుల్లో రూ.55 లక్షలు విరాళం**

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.1 నుండి రూ.లక్షలోపు విరాళం ఇవ్వదలచిన భక్తుల కోసం సులభతరంగా విరాళం ఇచ్చేం దుకు వీలుగా తిరుమలలోని శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో కియోస్క్ మిషన్లు(సెల్ఫ్ ఆపరే టెడ్ ఆన్‌లైన్ పేమెంట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ మిషన్ల ద్వారా అన్న ప్రసాదం ట్రస్టుకు 50 రోజుల్లో రూ.55లక్షలు విరాళం అందింది. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, ఒంటిమిట్ట కోదండ రామాలయం, బెంగుళూరులో శ్రీవారి ఆలయంలో కూడా ఈ మిషన్లు ప్రారంభించారు. ఈ మూడు ఆలయాల్లో ఈ మిషన్ల ద్వారా 15రోజుల్లో రూ.5లక్షలు విరాళంగా అందింది. ఈరోజు పేరూరు సమీపంలోని వకుళామాత ఆలయంలో కూడా ఈ కియోస్క్ మిషన్ ను ప్రారంభించారు. మరో వారం రోజుల్లో విజయవాడ, చెన్నై, హైదరాబాద్‌లోని శ్రీవారి ఆలయాల్లో కియోస్క్ మిషన్లను భక్తులకు అందుబాటులో తీసుకురానున్నారు. ప్రస్తుతం అన్న ప్రసాదం ట్రస్టుకు మాత్రమే విరాళం ఇచ్చే అవకాశం ఉంది. త్వరలో టీటీడీ ఆలయాల్లోని అన్ని సేవలకు ఈ మిషన్ల ద్వారా నగదు రహిత చెల్లింపు చేసే విధానాన్ని టీటీడీ అందుబాటులోకి తీసుకురానుంది.



# శివయ్య సేవలో జ్ఞానసంబంధ స్వామి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి స్వామి దేవస్థానంనకు తమిళనాడు శైవ పీఠాధిపతులు కుంభకోణం ధర్మపురం ఆధీనం మాసిలామణి దేశీగ జ్ఞానసంబంధ స్వామి దర్శనంనకు విచ్చే శారు. వారిని దేవస్థానం ఏఈఓ లోకేష్ రెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద వేద పండితులు స్వామీజీని శేష వస్త్రంతో సత్కరించి జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తి స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశా రు. అనంతరం స్వామీజీ దేవస్థానం కార్యనిర్వాణాధికారి టి.బాపిరెడ్డిని శేషవస్త్రంతో సత్కరించారు. త్వరలో జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలకు స్వామీజీని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు. వేద పండి తులు, పురోహితులు పాల్గొన్నారు.



# సర్వీస్ ప్రొవైడర్స్ నైపుణ్యత పొందాలి

**మెప్మా పిడి డాక్టర్ రవీంద్ర**

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు మున్సిపల్ పరిధిలోని సర్వీస్ ప్రొవైడర్స్‌కు వారివారి విభాగాల్లో వృత్తి నైపుణ్యతను పెంచు కునేందుకు మెప్మా ఆధ్వర్యంలో ఎన్ఎస్‌డిసి ద్వారా శిక్షణ ఇచ్చి అనంతరం సర్టిఫికెట్లు కూడా ఇప్పించి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తుందని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర తెలిపారు. శని వారం గూడూరు మునిసిపల్ కార్యాలయంలో కమీషనర్ అన్నవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్వీసు ప్రొవైడర్స్‌కు ఉపాధి నైపుణ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ డా.రవీంద్ర మాట్లా డుతూ ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో నివసించే వారికి ఇంటిలో వివిధ రకాల అవసరాలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వము మెప్మాద్వారా బ్యూటీషియన్ మెన్/ఉమెన్, ఎలక్ట్రీషియన్, కంప్యూటర్, ప్లంబర్, ఏసీ మెకానిక్, రిఫ్రీజీరేటర్స్, వాటర్ ప్యూరిఫికేషన్, గీజర్, వాషింగ్ మిషన్, టివి మెకానిక్ రీపేర్ చేసే వారికి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను అందిస్తారాన్నారు. కమీషనర్ మాట్లాడుతూ ప్రాజెక్టు డైరెక్టర్ సూచించిన విధంగా ఆసక్తి గల సర్వీస్ ప్రొవైడర్స్ వారి పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు రేషన్ కార్డు , ఆధార్ కార్డు , పాన్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జెరాక్స్‌లు తీసుకొని సోమవారం మెప్మా కార్యాల యం నందు సమర్పించి మీ పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ పెంచలయ్య, ఎల్‌టియిఎల్‌హెచ్ ప్రమీల, సిఓలు చందన, లత, టీఎల్ఎఫ్ఓబి, సర్వీసు ప్రొవైడర్స్, ఆర్పీలు పాల్గొన్నారు.



## అంతరించిపోతున్న సంస్కృతి, సాంప్రదాయాలను

# భావితరాలకు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యం

**బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు**
**మూడే హరి చౌహన్ నాయక్**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** జాతీయ సాంస్కృతిక ఉత్స వాలు కార్యక్రమాన్ని బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్వర్యంలో మూడే హరి చౌహన్ నాయక్ ఆధ్వర్యంలో రెండో రోజు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు శనివారంతో ఘనంగా ఆయన మాట్లా డుతూ అంతరించిపోతున్న సంస్కృతి, సాంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాలని అలాగే భావితరాల భవిష్యత్తుకు సంస్కృతి చాటి చెప్పాలని, గౌరవించాలని, వాటి విలువలు తెలుసుకోవాలని. అలాగే సంస్కృతి సాంప్రదాయం చాలా గొప్పవని, విలువైనవని, చెప్పడం జరిగింది. స్వామి హతిరాం బావాజీ యొక్క చరిత్ర ఈరోజుఘనంగా చెప్పడం జరిగింది ,ఈ కార్యక్రమంలో హతిరాంబావాజీ శ్రీ వెంకటేశ్వర స్వామి పాచికలు సందర్భం, వారు తిరుమలకు ఎలా వచ్చారు, వారి యొక్క జీవన గమనం, హతిరాం బావాజీ తిరుమలలో జీవ సమాధి ఎలా అయ్యారు కార్యక్రమాలన్నీ ఆహుతలను ఆకట్టుకున్నాయి. వెంకటేశ్వర స్వామి యొక్క భక్తి భావ భరితమైన నాటకాలు తరిగొండ వెంగమాంబ జీవిత చరిత్ర, అలాగే అన్నమయ్య సంకీర్తనలు, భరతనాట్యం, కూచిపూడి , సాంస్కృతిక జానపద కళలు, మహాభారతం మొదటి ఘట్టం, కోలాటాలు, భజనలు మొదలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పుంగునూరు నియోజవర్గం ఇన్చార్జమురళీమోహన్ యాదవ్ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ చెందిన వైస్ ఛాన్సర్ అప్పారావు బీసీనాయకులు లీడర్లు లోకల్ లీడర్లు హాజరయ్యారు.అలాగే వైస్ ఛాన్సర్ మాట్లాడుతూ బంజారాల యొక్క సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పదని వారు చరిత్రలోనే ఎన్నో శతాబ్దాల క్రితం యుద్ధ వీరులని, మహారాజులని చెప్పడం జరిగింది. టిప్పు సుల్తాన్ బంజారా చక్రవర్తి పృథ్వీరాజ్ చౌహాన్ వారిపై 17 సార్లు దండయాత్ర చేసిన ఓడని వీరుడు పృథ్వీరాజ్ చౌహాన్ అని గొప్పగా చెప్పడం జరిగింది. గిరిజనుల యొక్క సంస్కృతి, సాంప్రదాయాలు, విలువలు చాలా గొప్ప వని చెప్పడం జరిగింది. అలాంటి బంజారాల ముద్దుబిడ్డ హతిరాం బాబాజీయొక్క జీవిత చరిత్ర చాలా గొప్పదని బంజారాలకు ఆదర్శమని వారి వంశస్థులైన బంజారాలో గొప్ప వారిని చెప్పడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో కళాకారులకి ,గురువులకు ,వచ్చిన అతిధులకి ఘనంగా సన్మానించి మెమొంటోళ్లు ఇచ్చి వారిని గౌరవించడం జరిగింది. మధ్యాహ్నం పూట భోజనం కూడా కల్పించడం ఈ కార్యక్రమం ద్వారా జరిగింది.





# బంగారం వెండి దొంగతనం చేసే నిందితులు అరెస్ట్

**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 సంవత్సరం, ఆగస్టు 8వ తేదీ రాత్రి సమయలో యాదమరి మండ లం, ఎర్రచెను గ్రామలో ఒక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇల్లు ప్రధాన ద్వారం పగలగొట్టి ఆ ఇంట్లో బీరువాలో ఉన్న బంగారు, వెండి దొంగతనం చేసిన కేసులో సంబంద పడిన ఇద్దరు నిందితులు విక్రమ్ దేవరాజ్, తండ్రి ఎం.విక్రమ్, డోర్ నెంబర్-236, ఆర్.పట్టి గ్రామము, పాలూరు పోస్ట్, ఆంబూర్ తాలూకా, తిరుపత్తూరు జిల్లా, తమిళనాడు. ప్రస్తుతం నల్లాగనూరు గ్రామం, పుట్టవారిపల్లి పంచా యతీ, పరదరామి సమీపం, గుడియాత్తం తాలూకా, వేలూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం, సెల్వరాజ్ పెరుమాళ్ తండ్రి సెల్వరాజ్, నల్లాం గనూరు గ్రామం, పుట్టవారిపల్లి పోస్ట్, పరదరామి సమీపంలో, గుడి యాత్తం తాలూకా, వేలూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రంలు బంగారు 170 గ్రాములు, దాని విలువ రూ.6.80లక్షలు, వెండి 107 గ్రాము లు 56 మిల్లులు, దాని విలువ రూ.10వేలు. అలాగే రెండు హీరో హొండా మోటార్ సైకిల్ దాని విలువ లక్ష ఇరవై వేలు. మొత్తం కలిపి .810,000/- ఇంతకు ముందు ఇదే కేసులో-1 ముద్దాయి అయిన ఈశ్వరన్ నారాయణమూర్తి, పెర్నం బట్టు టౌన్, తమిళనాడు రాష్ట్రము అనే అతని వద్ద నుండి 47.5 గ్రాముల బంగారు దాని విలువ రూ.1,90,000 స్వాదీనం పరుచుకోవడమైనది. ఈ కేసు చేధనలో వెస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ నాయుడు, యాదమరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఈశ్వరయ్య, సిబ్బంది ముఖ్య పాత్ర పోషించినారు.



# 22 ఏ ఎత్తివేయండి...




## -దామినేడు బాధితుల ఆవేదన

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్ :**22 ఏ బ్యాన్లో ఉన్న భూమిని ఎత్తి వేసి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని దామినేడు ప్లాట్స్,గృహ బాధితులు ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు తులసి ప్రసాద్,సిద్ధానాయక్, మాట్లాడారు.దామినేడు లెక్క దాఖలలో మొత్తం మీద 459 ఎకరాలలో దాదాపు 2500 మందికి పైగా బాధితులు ఉన్నామని,ఇందులో ఐదు మందికి కేవలం 192 ఎకరాలు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించి.మిగతా 262 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా 2008 సంవత్సరంలో 22 ఏ ప్రభుత్వం భూమి క్రింద రెవెన్యూ అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది ప్రభుత్వానికి చూపడం దారుణమన్నారు.నాటి నుంచి నేటి వరకు 20 సెంట్ల నుంచి వంద సెంట్ల వరకు కొనుగోలు చేసిన లబ్దిదారులు నానా ఇబ్బందులకు గురి అవుతున్నామని అన్నారు.ఇకనైనా సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సంబంధిత మంత్రి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తమ బాధలను అర్థం చేసుకుని 22ఏ బ్యాన్ కింద ఉన్న భూమిని వెంటనే రద్దు పరచి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడంతో పాటు తమ కుటుంబాలను, పిల్లలను,వారి బిడ్డలను ఆదుకోవాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో రవిచంద్రారెడ్డి,పెంచల రత్నయ్య,శేషారెడ్డి, మునిరత్నం,తదితరులు పాల్గొన్నారు.

# బస్సుల మరమ్మతుల నిర్వహణపై.. తిరుపతి డిఎం ప్రత్యక్ష తనిఖీ

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్ :** బస్సుల మరమ్మతుల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ తిరుపతి డిపో మేనేజర్ బాలాజీ శనివారం తిరుపతి డిపోలోని గ్యారేజ్ నందు ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు డిపో నందు నిర్దేశించిన విధంగా నెలవారి పూర్తి మరమ్మతుల కోసం గుర్తించబడి,ఎన్నుకోబడిన బస్సుల యందు నిర్వహించబడిన పలు మరమ్మతుల అంశాలను పూర్తిగా చేయబడ్డాయా లేదా అన్న విషయం డిఎం ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.మరమ్మతులు పూర్తి అయిన తర్వాత శాశ్వత ప్రాతిపదికన కేటాయించిన డ్రైవర్లు ఆ బస్సుల పనితీరు సంతృప్తికరంగా ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత మరమ్మతుల నిర్వహణ పర్యవేక్షకులు,సాంకేతిక సిబ్బందితోపాటు ఆ బస్సులను ఐదు కిలోమీటర్ల నుంచి పది కిలోమీటర్ల వరకు సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ ద్వారా నడిపించి అందులో భద్రతకు సంబంధించిన అతి ముఖ్య అంశాలైన బ్రేక్ మరియు స్టీరింగ్ లపై నాణ్యతలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇలా చేయడం ద్వారా సదరు బస్సు తిరిగి నిర్దేశిత మరమతులకు వచ్చేవరకు మార్గమధ్యంలో ప్రయాణికులకు అలాగే సిబ్బందికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా నడిపే విధంగా చర్యలు




డిపో మేనేజర్ బాలాజీ తీసుకున్నారు.



# మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం

**చౌడేపల్లి మేజర్న్యూస్:** మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారిని తిరుమలమ్మ, కేశవరెడ్డి, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కేశవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నూతన వరవడిని సృష్టిస్తూ ముందుకు వెళ్లాలని తెలియజేశారు. నేటి విద్యార్థుల హృదయాంతరంగంలో నిరంతరం జ్వలించే చైతన్యమే జాతి పురోభివృద్ధికి ప్రతీక అని ప్రతి ఒక విద్యార్థి మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని తిరుమలమ్మ ఆకాంక్షించారు. ఈ ప్రదర్శన పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పి.జి.టి సుదర్శన్ కుమార్, విజయలక్ష్మి వ్యవహరించారు. ప్రథమ విజేత సి ధనుష్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాగితి, ద్వితీయ విజేత పూజ శ్రీ,శరణ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చారాల తృతీయ విజేత ఫాసుల్లా ఎంపీ యుపిఎస్ కోటూరు విజేతలగా నిలిచారు. వీరికి బహుమతులను ప్రధానం చేశారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 30వ తేదీ చిత్తూరు జిల్లాలో జరిగే జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిలు రఘు మరియు లావణ్య ఉపాధ్యాయులు ఆనంద్, సుబ్రహ్మణ్యం, ఉమాశంకర్ రెడ్డి. ప్రతిమ, శివప్రసాద్. పూర్ణిమ, జగన్మోహన్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, ఈశ్వర్, శ్రీనివాసన్, పరిమళ, కవిత పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానపరచడం విచారకరం

**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కేంద్రమంత్రి అమీషా అవమానపరచడం విచారకరమని గంగాధర నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ అన్నారు. శనివారం వెదురుకుప్పం మండలం అగ్రహారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్గంలో కీలక పదవిని అనుభవిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరచడం బాధాకరమన్నారు. అనంతరం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ భాను చంద్ర, సింగిల్ కుమార్, హరిబాబు, సత్యవేలు తదితరులు పాల్గొన్నారు.



# పురవీధుల ఊరేగిన అయ్యప్ప స్వామి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ నవగ్రహ ఆలయం వద్ద వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు .

